వైసీపీకి ఎదురుదెబ్బ
జడ్పీటీసీల సమావేశానికి సగం మంది గైర్హాజరు - 7లో

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY





లడ్డూ అపవిత్రం గళమెత్తిన జనం

తిరుమల లడ్డూ అపవిత్రంపై దెందులూరు ఎన్టీఆర్ విగ్రహం వద్ద సోమవారం శాంతియుతంగా నిరసన తెలుపుతున్న గ్రామస్థులు, రామదండు సభ్యులు



శ్రీవారి ఆలయంలో లఘు సంప్రోక్షణ

హిందూ మనోభావాలను మంటకలిపే విధంగా జగన్ తీసుకున్న నిర్ణయాలతో ఏర్పడిన సంక్షోభ నివృత్తి కోసం ద్వారకాతిరుమల శ్రీవారి ఆలయంలో లఘు సంప్రోక్షణ, మహాశాంతి హోమం



కుండపోతగా కురిసిన వాన

ఏలూరులో కురిసిన భారీ వర్షంతో ఆర్ఆర్‌పేటలో మురుగు కాల్వలు పొంగి కాల్వను తలపిస్తున్న రోడ్డు

ఏలూరు టూటౌన్, సెప్టెంబరు 23 : ఏలూరు నగరంలో సోమవారం కురిసిన వర్షానికి నగరంలో రోడ్లన్నీ జలమయం అయ్యాయి. టూటౌన్‌లో కురిసిన భారీ వర్షానికి ఆర్ఆర్.పేట లోబ్రిడ్జి, వన్‌టౌన్, టూటౌన్ ప్రాంతంలో రోడ్లు నీట మునిగి రాకపోకలు నిలిచిపోయాయి. ఆర్ఆర్.పేట, పవర్‌పేట, అశోక్‌నగర్, పత్తేబాద, వన్‌టౌన్‌లో పలు ప్రాంతాలు జలమయం అయ్యాయి. డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో వర్షపునీరు నిలిచి పోవడంతో ప్రజలు, విద్యార్థులు పడ్డారు. నగరపాలక సంస్థ అధికారులు వర్షపునీటిని బయటకు పంపేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని నగరవాసులు కోరుతున్నారు.



కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న ఎమ్మెల్యే చింతమనేని

అర్జీలు సకాలంలో పరిష్కారం

» కలెక్టర్ వెట్రిసెల్వి

ఏలూరు రూరల్, సెప్టెంబరు 23 : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన అర్జీలను అర్జీదారుడు సంతృప్తిచెందేలా సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన టి.జి.ఆర్.ఎస్ కార్యక్రమంలో అర్జీలు, ఫిర్యాదులను కలెక్టర్‌తో పాటు జేసి ధాత్రిరెడ్డి, డీఆర్వో పుష్పమణి, డీఆర్‌డిఏ పీడీ విజయ్‌రాజు, ఆర్డీవో ఎస్.ఎస్ ఖాజావలీ స్వీకరించారు. కొంతమంది విభిన్న ప్రతిభావంతులు రాగా వేదిక దిగి వారివద్దకే వెళ్ళి కలెక్టర్ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. దివ్యాంగుడైన యాతం రాజశేఖర్‌కు దొండపాడు బి.డి.ఆర్.సి ఉమా ఎడ్యుకేషనల్ టెక్నికల్ సొసైటీ ద్వారా ఉచితంగా కృత్రిమ కాలును కలెక్టర్ వెట్రిసెల్వి చేతుల మీదుగా అందజేశారు.

వైసీపీ నేత భూకబ్జాపై ఫిర్యాదు

పేదల ఇళ్ల స్థలాలను కాజేసిన అక్రమార్కులపై చర్యలు చేపట్టాలని, బాధితులకు న్యాయం చేయాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కలెక్టర్ వెట్రిసెల్వి, ఎస్పీ ప్రతాప్‌లను దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కోరారు. పెదపాడు మండలం వడ్డిగూడెం గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు మోరు రామరాజు గ్రామంలో 560 మంది పేద కుటుంబాల ఇళ్ల స్థలాల కోసం కొనుగోలు చేసిన 12.18 ఎకరాల పట్టా భూమిని కాజేశాడంటూ బాధితులు కలెక్టరేట్ వద్ద గ్రామస్థులు ధర్నా చేశారు. బాధితులకు బాసటగా ఎమ్మెల్యే చింతమనేని నిలిచి వారిని వెంటపెట్టుకుని వెళ్లి కలెక్టర్, ఎస్పీలకు ఫిర్యాదు చేశారు. ఇళ్ల స్థలాలు ఇస్తామని తమ వద్ద నుంచి రూ.76 లక్షలు రామరాజు గ్రామం మొత్తాన్ని మోసం చేశాడంటూ ఆరోపించారు. పేదల ఇళ్ల స్థలాల కోసం కొనుగోలు చేసిన భూమిని చేపల చెరువుగా మార్చేశాడని ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణకు ఆదేశిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఘంటసాల సుబ్బరాజు, ముంగర విష్ణు, పెద్దసంఖ్యలో వడ్డిగూడెం గ్రామస్థులు పాల్గొన్నారు.

'చలో విజయవాడ'కు తరలివెళ్లారు

ఏలూరు అర్బన్, సెప్టెంబరు 23 : పీహెచ్‌సీల వైద్యాధికారులు కొద్దిరోజులుగా చేస్తున్న దశలవారీ ఆందోళనలో భాగంగా సోమవారం జరిగిన 'చలో విజయవాడ' ధర్నా కార్యక్రమానికి జిల్లా నుంచి 85 మంది హాజరయ్యారు. విజయవాడ ధర్నా చౌక్‌లో జరిగిన ఆందోళనకు ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో మంగళవారం కూడా ధర్నాను అక్కడే కొనసాగిస్తామని ఏపీ పీహెచ్‌సీల డాక్టర్ల అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ పూర్ణచంద్ర కుమార్ తెలిపారు. మరోవైపు క్షేత్రస్థాయిలో వైద్యాధికారుల సమ్మెతో స్తంభించిన వైద్యసేవలను ప్రత్యామ్నాయ మార్గాల్లో కొనసాగించడానికి జిల్లా వైద్యఆరోగ్యశాఖ ఏర్పాట్లు చేసింది. ఏలూరు అర్బన్ హెల్త్‌సెంటర్ (హెల్త్ అండ్ వెల్‌నెస్)లలో పనిచేస్తున్న 14 మంది కాంట్రాక్టు వైద్యులను మండలానికి ఒకరు వంతున కేటాయించి, వారంలో మూడురోజులు ఒక్కో పీహెచ్‌సీలో విధులు నిర్వర్తించేలా నిర్ణయం తీసుకున్నారు. ఇన్‌సర్వీస్ కోటా యధాతథంగా కొనసాగింపుపై మంగళవారం సంఘ నాయకులతో ప్రభుత్వం మరోదఫా చర్చలు జరిపే అవకాశం ఉంది.

కొలిక్కివచ్చిన.. బదిలీల పర్వం!



పంచాయతీ రాజ్, రెవెన్యూ బదిలీలు పూర్తి..

» వీఆర్వోలు, డీటీలు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్ల బదిలీ
» పీఆర్ ఎస్ఈగా ఈఈకి పదోన్నతి
» డ్వామా డీవీవో బదిలీ

ఏలూరు సిటీ, సెప్టెంబరు 23 : పంచాయతీ రాజ్, రెవెన్యూ బదిలీలు పూర్తయినట్లే. ఇప్పటికే ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ బదిలీల ప్రక్రియ పూర్తయింది. ఏలూరు జిల్లాకు సంబంధించి రెవెన్యూ శాఖలో బదిలీల పర్వం పూర్తయింది. డీటీలు, ఎంఆర్ఐలు, సీనియర్ అసిస్టెంట్లు, వీఆర్వోలు, జూనియర్ అసిస్టెంట్లు, ఆఫీస్ సబార్డినేట్లు బదిలీల ప్రక్రియను పూర్తి చేసి జాబితాలను విడుదల చేశారు. రెవెన్యూ ఉద్యోగులకు సంబంధించి ఇంటర్ డిస్ట్రిక్ట్ బదిలీల ప్రక్రియను పూర్తి చేశారు. పంచాయతీ కార్యదర్శుల బదిలీలు గ్రేడ్-1 నుంచి గ్రేడ్-5 వరకు పూర్తి చేసినా ఇంకా జాబితాలు విడుదల కాలేదు. ఇక జిల్లా అధికారులకు సంబంధించి ఒక్కొక్కటిగా ఉత్తర్వులు వెలువడుతున్నాయి. ఈ రకంగా పరిశీలిస్తే జిల్లాలో విద్యుత్ శాఖలో కూడా బదిలీల పర్వం కొనసాగుతోంది.

రెవెన్యూ శాఖలో..

ఏలూరు జిల్లాలో రెవెన్యూ శాఖకు సంబంధించి ఇద్దరు తహసీల్దార్లను బదిలీ చేశారు. కుక్కునూరు తహసీల్దార్ పీవీ చలపతి రావును బుట్టాయిగూడెం తహసీల్దార్‌గా, కైకలూరు తహసీల్దార్ ఎం.ఉదయ భాస్కర్‌ను నూజివీడు డీఏవో కార్యాలయంలో డీఏవోగా బదిలీ చేశారు. ఇక డిప్యూటీ తహసీల్దార్ల బదిలీల్లో భాగంగా జిల్లాలో 47 మంది డీటీలను, 20 మంది సీనియర్ అసిస్టెంట్/ ఎంఆర్ఐలను బదిలీ చేశారు. గ్రేడ్ -1 వీఆర్వోలలో ఏలూరు జిల్లాకు సంబంధించి 170 మంది వీఆర్వోలను, ఏలూరు జిల్లాలో కలిసి ఉన్న కృష్ణా జిల్లా మండలాలకు సంబంధించి 51 మంది వీఆర్వోలను బదిలీ చేశారు. ఇంటర్ డిస్ట్రిక్ట్ బదిలీలలో భాగంగా ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని 18 మంది గ్రేడ్-1 వీఆర్వోలను వివిధ ప్రాంతాలకు బదిలీ చేశారు. గ్రేడ్-2 వీఆర్వోల బదిలీలలో భాగంగా ఏలూరు జిల్లాలోని 49 మందిని, ఏలూరు జిల్లాలోని కృష్ణా జిల్లా మండలాలకు చెందిన 20 మందిని బదిలీ చేశారు. ఇంటర్ డిస్ట్రిక్ట్ బదిలీలలో భాగంగా 17 మంది గ్రేడ్-2 వీఆర్వోలను ఇతర ప్రాంతాలకు బదిలీ చేశారు.

డ్వామా డీవీవో బదిలీ

ఏలూరు డ్వామా డీవీవోగా పనిచేస్తున్న ఏవీ విజయలక్ష్మిని బాపట్ల డ్వామా పీడీగా నియమించారు. జంగారెడ్డిగూడెం డీఎల్‌డీవోగా పని చేస్తున్న ఎం.రాజును కాకినాడ డ్వామా పీడీగా నియమించారు.

పీఆర్ ఎస్ఈగా మల్లేశ్వరి

ఏలూరు జిల్లా పంచాయతీరాజ్ ఎస్ఈగా ఐ.మల్లేశ్వరిని పదోన్నతిపై నియమిస్తూ పీఆర్అండ్ ఆర్‌డీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఉత్తర్వులు జారీ చేశారు.

జడ్పీలో బదిలీల వివరాలు

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ యాజ మాన్య పరిధిలో 429 మంది ఉద్యోగులకు బదిలీల ప్రక్రియ పూర్తి చేసి ఉద్యోగులకు ఉత్తర్వులు కాపీ లను అందజేశారు. ఇందులో ప్రధానంగా అడ్మినిస్ట్రేటివ్ అధికారులు 42 మంది, సీనియర్ అసిస్టెంట్స్ 78 మంది, జూనియర్ అసిస్టెంట్లు 118 మంది, టైపిస్ట్‌లు 15 మంది, ల్యాబ్/ లైబ్రరీ అసిస్టెంట్లు 53 మంది, రికార్డు అసిస్టెంట్లు 79 మంది, ఆఫీస్ సబార్డినేట్స్ 20 మందిని బదిలీ చేశారు.



■ ఈవోలకు స్థాన చలనం

ఏలూరు రూరల్ /జంగారెడ్డిగూడెం/ఏలూరు క్రైం/ఏలూరు అర్బన్ : దేవ దాయశాఖలో ఆలయా ల్లో పనిచేస్తున్న ఎగ్జిక్యూటివ్ అధికారులను బదిలీ చేస్తూ ఎండో మెంట్ కమిషనర్ ఎల్.సత్యనారా యణ ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో గ్రేడ్-1 38 మంది, గ్రేడ్-2 42 మంది, గ్రేడ్-3 32 మంది అధికారులను బదిలీ చేశారు. జిల్లాలో ఆయా ఆలయాల్లో ఈవోలుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తక్షణం రిలీవ్ అయ్యి కేటాయించిన స్థానాల్లో విధుల్లో చేరాలంటూ ఎండోమెంట్ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు.

■ మద్ది ఈవోగా చందన

జంగారెడ్డిగూడెం మండలం గుర్వాయిగూడెం మద్ది ఆంజనేయ స్వామి దేవస్థాన ఈవో ఆకుల కొండలరావు బదిలీ అయ్యారు. కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు మండలం వేమవరంలోని కొండాలమ్మ దేవ స్థాన ఈవోగా ఆయన బదిలీపై వెళ్లగా కాకినాడ ఎంఎస్ఎం చారిటీస్ నుంచి ఆర్‌వి. చందన అసి స్టెంట్ కమిషనర్ హోదాలో ఈవోగా సోమవారం జాయినింగ్ రిపోర్టు పంపినట్టు కార్యాలయ సిబ్బం ది తెలిపారు. కాగా జంగారెడ్డిగూడెం ఎంపీడీవో కె.విజయ ప్రసాద్ తూర్పుగోదావరి జిల్లా పి.గన్న వరం ఎంపీడీవోగా బదిలీపై వెళ్లారు.

■ కమిషనర్‌గా వెంకటరమణ

జంగారెడ్డిగూడెం మున్సిపల్ కమిషనర్ జె.నరేం ద్రకుమార్ నెల్లూరు జిల్లా వెంకటగిరి మునిసిపల్ కమిషనర్‌గా బదిలీ అయ్యారు. జంగారెడ్డిగూడెం మునిసిపల్ కార్యాలయంలో మేనేజరుగా పనిచేసే కె.వెంకటరమణకు జంగారెడ్డిగూడెం మునిసిపల్ కమిషనర్‌గా బాధ్యతలు అప్పగిస్తూ మునిసిపల్ శాఖ నుంచి ఆదేశాలొచ్చాయి.

■ డీటీసీగా కరీమ్

జిల్లా ఉపరవాణా శాఖాధికారిగా ఎస్‌కే కరీమ్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిం ది. రాష్ట్రంలో 11 మంది టీడీసీలను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇప్పటి వరకూ జిల్లా ఉప రవాణాశాఖాధికారిణిగా పనిచేస్తున్న ఎస్. శాంతకుమారిని కర్నూలు జిల్లా ఉప రవాణా జిల్లా శాఖాధికారిణిగా నియమించారు. గుంటూరు జిల్లా ఉప రవాణాశాఖాధికారిగా పనిచేస్తున్న ఎస్‌కే కరీమ్‌ను ఏలూరు జిల్లా ఉప రవాణా శాఖాధికారిగా నియమించారు. జంగారెడ్డిగూడెం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న కేవీఎస్ ప్రసాద్‌ను కొవ్వూరు యూనిట్ ఆఫీస్ ఎంవీఐగా, కొవ్వూరులో పనిచేస్తున్న మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ భీమారావును ఏలూరు డీటీ సీఏ కార్యాలయంలో ఎంవీఐగా, రాజమహేంద్ర వరం జిల్లా ట్రాన్స్‌పోర్టు కార్యాలయంలో పని చేస్తున్న మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ రంగనాయకులను జంగారెడ్డిగూడెం ఆర్టీవో కార్యాలయంలో ఎంవీఐగా. ఏలూరు ఉప రవాణాశాఖ కార్యాలయంలో అసిస్టెంట్ మోటారు వెహికల్‌గా పని చేస్తున్న టీవీ కృష్ణవేణిని నూజివీడు యూనిట్ ఆఫీస్‌కు, విజయవాడ డీటీసీ కార్యాలయంలో అసి స్టెంట్ మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న సత్యఫణితేజను పశ్చిమగోదావరి జిల్లా ట్రాన్స్‌పోర్టు కార్యాలయానికి, జంగారెడ్డిగూడెం ఆర్టీవో కార్యాలయంలో ఏఎంవీఐగా పనిచేస్తున్న వీఎల్ ప్రవీణను కొవ్వూరు యూనిట్ ఆఫీస్‌కు, కొవ్వూరు యూనిట్ ఆఫీస్‌లో పనిచేస్తున్న ఏఎంవీఐ ఎండీ జమీర్‌ను ఏలూరు డీటీసీ కార్యాలయానికి బదిలీ చేశారు.

■ ఆర్టీసీ డీపీటీవో బదిలీ

ఆర్టీసీ విభాగంలోని జిల్లా ప్రజారవాణాధికారిగా పనిచేస్తున్న ఎస్‌వీఆర్ వర ప్రసాద్‌ను పశ్చిమ గోదావరి జిల్లా ప్రజా రవాణా ధికారిగా బదిలీ చేశా రు. తిరిగి ఆయనను ఏలూరు జిల్లా ప్రజా రవాణా ధికారిగా పూర్తి అదనపు బాధ్యలను అప్పగించారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఆయన పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు జిల్లా బాధ్యతలను నిర్వర్తించనున్నారు.

■ జిల్లా పరిశ్రమల అధికారిగా ప్రతాప్

జిల్లా పరిశ్రమల అధికారి (జేడీ)గా ఇ.ప్రతాప్ బదిలీపై తిరుపతి నుంచి జిల్లాకు నియమితుల య్యారు. ఈ మేరకు పరిశ్రమల శాఖ కమిషనరేట్ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రస్తుతం జేడీగా పనిచేస్తున్న ఆదిశేషు విశాఖపట్నంకు బదిలీ అయ్యారు. అయితే ఆదిశేషు జిల్లాలో బాధ్యతలు చేపట్టి కొన్ని నెలలే కావడం, కొత్తగా నియమితులైన ప్రతాప్ జిల్లాకు వచ్చేందుకు సుముఖంగా లేనట్టు ప్రచారం జరుగుతోంది. దీనిపై ఒకటి, రెండు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

కో ఆప్షన్ సభ్యుల నామినేషన్లు

ఏలూరు టూటౌన్, సెప్టెంబరు 23 : నగర పాలక సంస్థ కో ఆప్షన్ సభ్యులుగా చోడే వెంకటరత్నం, కొల్లేపల్లి రాజు, జాలా సుమతి నామినేషన్లు దాఖలు చేశారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో నామినేషన్లను అడిషనల్ కమిషనర్ జి.చంద్రయ్యకు నామినేషన్ పత్రాలు అందజేశారు. అంతకుముందు టీడీపీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ పార్టీకి విధేయులుగా పని చేసిన వారికి తప్పనిసరిగా గుర్తింపు లభిస్తుందన్నారు. కో ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, పెద్దిబోయిన శివప్రసాద్, చోడే బాలు, నెరుసు గంగరాజు, జంపా సూర్యనారాయణ, బాలాజీ, హనుమంతరావు పాల్గొన్నారు.

రఘురామకృష్ణంరాజును అరెస్ట్ చేయాలి

ఏలూరు రూరల్, సెప్టెంబరు 23: ఉండి నియోజకవర్గం ఏలేరుపాడులో అంబేద్కర్ విగ్రహం దగ్గర దళితులు ఏర్పాటు చేసుకున్న ఫ్లెక్సీని తొలగించిన ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజును అరెస్ట్ చేయాలని మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్బూరి అనిల్ బాబు డిమాండ్ చేశారు. కలెక్టరేట్ వద్ద సోమవారం వివిధ ఎస్సీ సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఒక వీధి రౌడీలా ఎమ్మెల్యే ఎస్సీలపై విరుచుకుపడ్డారని, ఆయనే స్వయంగా ఫ్లెక్సీలు తొలగించారని ఆయనపై ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేయాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. మాలజాతి యోధుల పోరాట సంఘం నాయకులు అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. మెండెం సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ వద్ద మాలజాతి యోధుల పోరాట సంఘం నాయకుల నిరసన

పాలన మాది.. సత్తా మీది!

ఇది మంచి ప్రభుత్వం.. ఈ నినాదంతో వంద రోజులు ఊరూవాడా కూటమి పక్షాన ప్రజా ప్రతినిధులు, వివిధ వర్గాల నేతలు, అనుకూల వర్గం యావత్తు ప్రజల చెంతకు చేరుతుంది. గడిచిన వంద రోజుల్లో ఎలాంటి సానుకూలత రాష్ట్రంలో రప్పించగలిగామో అందరి ముంగిట నేతలు వివరిస్తున్నారు. సమావేశాలన్నింటికీ ఊరూవాడా కదిలివస్తున్నారు.

ఊరూవాడా ప్రజల ముంగిట కూటమి నేతలు

» అన్నిచోట్ల భారీగా తరలివస్తున్న జనం
» తామెలాంటి పాలన అందిస్తున్నామో వివరిస్తున్న ఎమ్మెల్యేలు
» సమావేశాల సక్సెస్‌తో కూటమిలో ఉత్సాహం.. వైసీపీలో గాబరా

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి) :

ఐదేళ్ల విధ్వంసానికి తెర దించుతూ పాలనా వ్యవహారాలను గాడిన పెడుతూ, సంక్షేమాన్ని ప్రజలకు చేరువ చేస్తూ అందరి మన్ననలు అందుకున్న నూరు రోజుల పాలనలో తాము ఎలా రాష్ట్రాన్ని ఒడ్డెక్కిస్తున్నది 'ఇది మంచి ప్రభుత్వం' పేరిట ప్రజలకు వివరించే కార్యక్రమం. కూటమి ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టిన తర్వాత ఆర్థిక సంక్షోభాన్ని అధిగమించి మరీ వేగంగా ముందడుగు వేసింది. తొలుత పేద వర్గాలకు ఒకటో తేదీనే అందించాల్సిన పింఛన్ వైసీపీ తన పాలన చివర్లో అనేక రకాలుగా ముళ్ళేసింది. కూటమి పింఛన్ ఇచ్చేందుకు అడ్డుపడుతోందంటూ విష ప్రచారం చేసింది. కాని వీటన్నింటినీ అధికార పగ్గాలు చేపట్టిన వంద రోజుల్లోనే కూటమి ప్రభుత్వం పటాపంచలు చేసింది. తాము ప్రకటించిన పింఛన్ పెంపుదల నిర్ణయాన్ని తక్షణం అమలులోకి తేవడానికి ఆర్థిక భారమైనా బేఖాతర్ చేస్తూ అమలు చేసింది. మూడు నెలల బకాయిలతో పాటు పెంచిన పింఛన్‌ను అమలులోకి తెచ్చింది. ఇదే ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై నమ్మకాన్ని మరింత పెంచింది. తమ వంద రోజుల పాలనలో తామేమి చేయగలిగామో, ఎలాంటి పాలన అందించబోతున్నామో ప్రజల ఎదుటే వివరించేందుకు ఎమ్మెల్యేలు, తమ కేడర్ వెంట రాగా నిర్దేశించిన గ్రామాలకు ప్రతిరోజు వెళ్ళి స్థానికులతో మమేకం అవుతున్నారు. ఒక్క పింఛనే కాదు.. నిరుద్యోగ యువతకు మెగా డీఎస్సీ, ఉద్యోగులందరికీ ఒకటో తారీఖునే జీతాలే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా పేదల ఆకలి తీర్చేందుకు వంద అన్న క్యాంటీన్లను ఆరంభించిన విషయాన్ని వివరించడమే కాకుండా కరపత్రాల రూపంలో ఇంటింటికీ అందించడంలో కూటమి నేతలు బిజీగా ఉన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టును కూటమి రద్దు చేయడం ప్రజల్లో మరింత అనుకూలత పెంచింది.

పల్లెకుపోదాం చలోచలో..

ఎన్నికలకు ముందు, ఫలితాలు వెలువడిన తర్వాత కూటమి నేతలంతా ప్రజల మధ్యే గడుపుతున్నారు. ప్రత్యేకించి గడిచిన వంద రోజుల్లో ఒకవైపు పాలనా వ్యవస్థను గాడిన పెట్టడంలో క్షేత్రస్థాయి నుంచి తమ వంతు కృషి చేస్తూ వస్తున్న ఎమ్మెల్యేలు, మంత్రులు, కూటమి నేతలంతా ఇప్పుడు పల్లెబాట పట్టారు. ప్రత్యేకించి సమాచార మంత్రి కొలుసు పార్థసారథి తన నియోజకవర్గమైన నూజివీడులో ఎక్కడికక్కడ ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్నిభారీగా నిర్వహిస్తున్నారు. మంత్రి పాల్గొంటున్న అన్నిసమావేశాలకు వివిధ వర్గాల ప్రజలు హాజరుకావడమే కాకుండా కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాతే తాము ఊపిరి పీల్చుకోగలుగుతున్నామని, పనిలో పనిగా ప్రభుత్వం తమ హామీలను మరింతగా అమలు చేయాలన్న ఆకాంక్షను వ్యక్తం చేస్తున్నారు. మిగతా నియోజకవర్గాల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలు కూటమి విజయాన్ని కరపత్రాల రూపంలో ఇంటింటికి చేరవేస్తున్నారు. ప్రత్యేకించి టీడీపీ కేడర్ ఈ విషయంలో పూర్తి చొరవ తీసు కుంటోంది. ఇది మంచి (మిగతా 8వ పేజీలో)



భీమడోలు మండలం దుద్దేపూడిలో ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లు అందిస్తున్న ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు



ఎంపీడీవో కార్యాలయానికి..

తాళాలు వేసిన ఎంపీపీ

లోపల 12 మంది సిబ్బంది నిర్బంధం

పోలవరం, సెప్టెంబరు 23 : పోలవరం మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి సోమవారం సాయంత్రం ఎంపీపీ తాళాలు వేసి 12 మంది కార్యాలయ సిబ్బందిని నిర్బంధించిన ఘటన స్థానికంగా సంచలనం రేపింది. పోలవరం ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి ఉదయం కార్యాలయానికి వచ్చి వెళ్లారు. మళ్ళీ సాయంత్రం మూడు గంటలకు ఆయన వచ్చేసరికి కార్యాలయంలో ఎంపీడీవో, సూపరింటెండెంట్, ఈవోపీఆర్డీ లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ కార్యాలయంలో సిబ్బంది ఉండగానే కార్యాలయానికి తాళాలు వేసి ఇంటికి వెళ్ళిపోయారు. ఆ సమయంలో లోపల 12 మంది సిబ్బంది ఉండగా వారిలో ఒక మహిళా ఉద్యోగి, దివ్యాంగుడైన కంప్యూటర్ ఆపరేటర్ ఉన్నారు. కొద్దిసేపటికి భోజన విరామానికి వెళ్లి వచ్చిన సూపరింటెండెంట్ ఇతర అధికారులు విషయం తెలిసి ఎంపీపీకి ఫోన్ చేయగా స్పందించలేదు. సూపరింటెండెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఇప్పటి వరకు ఎంపీడీవోగా బాధ్యతలు నిర్వర్తించిన జి.శ్రీను మధ్యాహ్నం 12.40 నిమిషాలకు రిలీవ్ అయ్యి వెళ్లిపోయారన్నారు. మంగళవారం ఎల్ఎన్‌డీ పేటలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించాల్సి ఉందని ఆ కార్యక్రమానికి సంబంధించి ముందస్తు పనులు నిర్వర్తించి మధ్యాహ్నం 2 గంటలకు భోజన విరామానికి వెళ్లి మూడు గంటల సమయంలో వచ్చేసరికి తాళాలు వేసి ఉన్నాయని ఎంపీపీకి ఫోన్ చేయగా స్పందించకపోవడంతో జిల్లా అధికారులకు సమాచారం ఇచ్చినట్టు తెలిపారు. కాగా స్థానిక ఎమ్మెల్యే విషయం తెలిసి పార్టీకి చెందిన వ్యక్తిని ఎంపీపీ వద్దకు పంపగా తాళాలు ఇవ్వడానికి ఎంపీపీ నిరాకరిం చినట్టు తెలిసింది. జడ్పీ సీఈవోను వివరణ కోరగా తాళాలు ఇవ్వని పక్షంలో చర్యలు తీసుకుంటామన్నారు. రాత్రి 7.30 గంటల వరకు కార్యాలయంలో వేచి చూసిన సిబ్బంది వెనుక ద్వారం నుంచి బయటకు వచ్చి ఇళ్లకు వెళ్లారు.

రేపటి నుంచి ఎస్జీఎఫ్ ఉమ్మడి జిల్లా జట్ల ఎంపికలు

ఏలూరు అర్బన్, సెప్టెంబరు 23 : జిల్లా విద్యాశాఖ, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్జీఎఫ్) ఆధ్వర్యంలో అండర్-14, 17 విభాగాల్లో బాల,బాలికల జిల్లా క్రీడాజట్ల ఎంపికల షెడ్యూలును ఎస్జీఎఫ్ జిల్లా కార్యదర్శి కె.అలివేలు మంగ సోమవారం విడుదల చేశారు. ఆయా తేదీల్లో ఉదయం 9 గంటల నుంచి నిర్ణీత వేదికల్లో ఎంపికలు ఉంటాయని, క్రీడాకారులు ఎంట్రీఫారంతో సహా హాజరుకావాలని సూచించారు. ఈనెల 25న నెట్‌బాల్ ఎంపికలు గొరగనమూడి జడ్పీ హైస్కూలులో, సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్ ఎంపికలు పెదవేగి ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూలులో, హాకీ ఎంపికలు ఏలూరు ఏఎస్ఆర్ స్టేడియంలో జరుగుతాయి. 26న రైఫిల్ షూటింగ్ భీమవరం ఎస్‌సీహెచ్‌బీఆర్ఎం హైస్కూలులో, మోడరన్ పెంటాథ్లాన్ ఎంపికలు తణుకు బెల్‌వెదర్ ఇంటర్నేషనల్ స్కూలులో జరుగుతాయి. 28న బాస్కెట్‌బాల్ ఎంపికలు మార్టేరు జడ్పీ హైస్కూలు, 30న రగ్బీ ఎంపికలు ఎల్‌బీ చర్ల ఏపీ సోషల్‌వెల్ఫేర్ స్కూలులో జరుగుతాయి. అక్టోబరు 1న మాల్కంబ్, రోప్ స్కిప్పింగ్, టేబుల్ టెన్నిస్ ఎంపికలు ఎస్‌సీహెచ్‌బీఆర్ఎం హైస్కూలులో, ఫెన్సింగ్ ఎంపికలు శృంగవృక్షం జడ్పీ హైస్కూలు, బాక్సింగ్ ఎంపికలు పెనుమంట్ర జడ్పీ హైస్కూలులో జరుగుతాయని వివరించారు. వివరాలకు ఫోన్ నెంబరు 90308 94311 లో సంప్రదించాలని కోరారు.

నేడు రగ్బీ ఎంపిక పోటీలు

పెదవేగి, సెప్టెంబరు 23 : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్జీఎఫ్) ఆధ్వర్యంలో జరుగుతున్న 19 ఏళ్ల విభాగం క్రీడాపోటీల్లో భాగంగా 24వ తేదీ మంగళవారం రగ్బీ ఎంపిక పోటీలు ఉంటాయని ఎస్జీఎఫ్ ఉమ్మడి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి పెదవేగి గురుకుల విద్యాలయం పీడీ కె.జయరాజు తెలిపారు. ఉదయం పది గంటలనుంచి పెదవేగి ఏపీ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో జరుగుతాయని అర్హత కలిగిన విద్యార్థులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

నరసాపురం - శంషాబాద్ ఆర్టీసీ కొత్త సర్వీస్

నరసాపురం, సెప్టెంబరు 23: నరసాపురం నుంచి శంషాబాద్‌కు ఆర్టీసీ సోమవారం నుంచి ప్రవేశపెట్టిన కొత్త ఏసీ సర్వీస్ బస్సును ఎమ్మెల్యే నాయకర్, టీడీపీ ఇన్‌చార్జీ పొత్తూరిలు ప్రారంభించారు. ఈ బస్సు భీమవరం, ఉండి, ఆకివీడు, ఏలూరు, విజయవాడ మీదుగా శంషాబాద్ వెళుతుంది. ఉదయం 7 గంటలకు నరసాపురంలో బయలుదేరి రాత్రి 7 గంటలకు చేరుకుంటుంది. తిరిగి మరుసటి రోజు ఉదయం శంషాబాద్‌లో 7 గంటలకు బయలుదేరుతుంది. ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత డిపోకు నాలుగు కొత్త సర్వీసులు తీసుకొచ్చామన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని కొత్త బస్సులు వస్తాయన్నారు. డీఎం సుబ్బన్నరెడ్డి, ధనలక్ష్మి, తోట అరుణ, కృష్ణవేణి, పోలిశెట్టి సాంబ, కాగిత వెంకటేశ్వరావు, టి.లక్ష్మీనారాయణ, పొన్నాల నాగబాబులు పాల్గొన్నారు.

దాతల సేవలు ప్రశంసనీయం : ఐజీ అశోక్ కుమార్



రోగులకు కాలిపర్స్ అందిస్తున్న ఏలూరు రేంజ్ ఐజీ అశోక్‌కుమార్

ద్వారకాతిరుమల, సెప్టెంబరు 23: విర్డ్ ఆసుపత్రిలో దాతల సహకారంతో రోగులకు అందుతున్న సేవలు ప్రసంశనీయమని ఏలూరు రేంజ్ ఐజీ అశోక్ కుమార్ అన్నారు. ద్వారకాతిరుమలలో ఉన్న విర్డ్ ఆసుపత్రిని సోమవారం ఆయన సందర్శించారు. డీఎస్పీ శ్రావణ్ కుమార్‌తో కలసి అక్కడ ఉన్న రోగులకు కాలిపర్స్, కృత్రిమ అవయవాలను పంపిణీ చేశారు. గుప్త ఫౌండేషన్ చైర్మన్ ఎంఎం గుప్తా సహకారంతో కాలిపర్స్‌ను తయారు చేశామని ట్రస్ట్ చైర్మన్ ఎస్వీ సుధాకరరావు తెలిపారు. 10 మందికి కాలిపర్స్ , 8 మందికి కృత్రిమ అవయవాలను అందజేశారు. ట్రస్టీలు ఐవీఆర్ సుధాకరరావు,మూర్తి, వైద్యులు భవ్యచంద్, హమీద్, బాలాజీ, విహారీ, నాగేంద్రబాబు, సింధు, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం డీఎస్పీగా విశ్వనాథ్



తాడేపల్లిగూడెం రూరల్, సెప్టెంబరు 22: తాడే పల్లిగూడెం డీఎస్పీగా డి.విశ్వనాథ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ డీఎస్పీగా పనిచేసిన మూర్తి ఏసీబీకి బదిలీ అయ్యారు. బాధ్యతలు స్వీకరించిన విశ్వనాథ్‌కు తాడేపల్లిగూడెం సీఐలు సుబ్రహ్మణ్యం, రమేష్, ఎస్సైలు శుభాకాంక్షలు తెలిపారు.

ఆయుష్మాన్ భారత్ డిజిటల్ ఓపీ విభాగం ప్రారంభం



ఏలూరు క్రైం, సెప్టెంబరు 23 : ఏలూరు సర్వజన ఆసుపత్రి నందు సోమవారం ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్‌లో భాగంగా ఏర్పాటు చేసిన భారత్ డిజిటల్ మిషన్‌లో భాగంగా ఏర్పాటు చేసిన ఏబీహెచ్‌ఏ రిజిస్ట్రేషన్ కౌంటర్లను ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సుధాకర్ ప్రారంభించారు. నోడల్ అధికారిణి డాక్టర్ ఉషాకిరణ్, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ మల్లిఖార్జున, ఆర్ఎంవో డాక్టర్ దుర్గ కుమార్, ఏబీహెచ్‌ఏ రిజిస్ట్రేషన్ ప్రాధాన్యాలను వివరించారు.

హోటల్స్‌పై దాడి.. 20 గ్యాస్ సిలెండర్లు స్వాధీనం



ఏలూరు క్రైం/ ఉంగుటూరు సెప్టెంబరు 23 : గృహ అవసరాలకు వినియోగించాల్సిన గ్యాస్ సిలెండర్లను వాణిజ్య అవస రాలకు వినియోగిస్తున్నారని ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా విజిలెన్స్ ఎస్పీ శ్రీరాంబాబుకు సమాచారం అందింది. దీంతో ఆయన ఆదేశాల మేరకు విజిలెన్సు సీఐ శివరామకృష్ణ, విజిలెన్సు తహసిల్దార్ కన్యాకుమారి, విజిలెన్స్ ఏవో సురేష్, రెవెన్యూ, పౌరసరఫరాల అధికారులు ఉంగుటూరు మండలం నారాయణపురంలో దాడులు నిర్వహించారు. అక్కడ అమృత టిఫిన్ సెంటర్‌ను తనిఖీ చేసి 16 గృహ అవసరాల గ్యాస్ సిలెండర్లను గుర్తించి యజమాని శీలం పల్లేశ్వరరావుపై కేసు నమోదు చేశారు. వాటి విలువ 41 వేల 850 రూపాయలు అని తెలిపారు. ఉంగుటూరు మండలం చేబ్రోలు గ్రామంలో మీరామదినీ హోటల్‌ను తనిఖీ చేసి నాలుగు గ్యాస్ సిలెండర్లను స్వాధీనం చేసుకుని షాపు యజమాని సయ్యద్ ఖలీల్ రెహమాన్‌పై కేసు నమోదు చేశారు. వాటి విలువ 10,700 రూపాయలు అని తెలిపారు. ఎవరైనా గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ సిలెండర్లను వాణిజ్య పరంగా వినియోగిస్తే వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని విజిలెన్స్ అధికారులు హెచ్చరించారు.



ఉండి ఎమ్మెల్యేపై ఎస్పీకి ఫిర్యాదు చేస్తున్న దళిత నాయకులు

ఉండి ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలంటూ ఎస్పీకి ఫిర్యాదు

భీమవరం అర్బన్, సెప్టెంబరు 23: ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణ రాజు అనుచిత ప్రవర్తనపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ నయీం ఆస్మికి సోమవారం ఎస్పీ కార్యాలయంలో దళిత నాయకులు వినతిపత్రం అందించారు. దళిత మనోభావాలను దెబ్బతీసేలా ఆర్ఆర్ఆర్ ప్రవర్తించడం దారుణం అన్నారు. ఎస్సీ ఎస్టీ ఎట్రాసిటీ కేసు కింద కేసు నమోదు చేయాలన్నారు. దళిత నాయకులు కేసీ రాజు, నెలపాటి బాస్కరరావు, పాలపర్తి జోనా, కటికతల రెజినాల్డ్, తదితరులు పాల్గొన్నారు. జిల్లాలో ఉన్న దళిత సంఘాలు చలో కలెక్టరేట్ పిలుపు నివ్వడంతో పోలీసులు దళిత నాయకుల్ని ముందుగా అరెస్టు చేశారు. భీమవరంలో దళిత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గంటా సుందర్ కుమార్‌ను ఇంటివద్ద అరెస్టు చేశారు.



ద్వారకాతిరుమల ఆలయంలో లఘు సంప్రోక్షణ నిర్వహిస్తున్న అర్చకులు,పండితులు.. పాల్గొన్న ఎమ్మెల్యే మద్దిపాటి



గునుపూడి సోమేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న మల్లినీడి తిరుమలరావు (బాబీ), తదితరులు

అపచార పరిహారం

తిరుమల లడ్డు అపవిత్ర నివృత్తి కోసం ఆలయాల్లో పూజలు

ద్వారకాతిరుమలలో లఘు సంప్రోక్షణ, శాంతిహోమం

ద్వారకాతిరుమల, సెప్టెంబరు 23: తిరుమల తిరుపతి లడ్డూ ప్రసాదం విషయంలో ఏర్పడిన అపచారం కారణంగా ఎటువంటి అరిష్టాలు జరుగకుండా ద్వారకాతిరుమల వేకంటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం లఘు సంప్రోక్షణ, మహాశాంతి హోమం నిర్వహించారు. గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు పాల్గొని మాట్లాడుతూ లడ్డూ ప్రసాదం విషయంలో ఏర్పడిన అపచారం గత ప్రభుత్వ పాపమేనని ఈ ప్రభుత్వం దాని కారణంగా ఎటువంటి అరిష్టాలు జరుగకుండా ఆలయాల్లో ఈ పూజలు నిర్వహిస్తు న్నారని చెప్పారు. గత ప్రభుత్వంలో జరిగిన అపచారాలు ఈ ప్రభుత్వంలో జరుగవని హామీ ఇస్తున్నామని దైవసన్నిధిలో ఎక్కడా పవిత్రతకు భంగం వాటిల్లకుండా చూస్తామన్నారు.లంకా సత్యన్నారాయణ, పోలిన శ్రీనివాస రావు, మొగతడకల ఓంప్రకాష్ చౌదరి, దేవస్థానం ఈఈ డీవీ భాస్కర్, ఏఈవో నటరాజారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రసాదాల తయారీని తనిఖీ చేసిన ఎమ్మెల్యే



చినవెంకన్న ఆలయంలో ప్రసాదాల తయారీ విభాగాన్ని, తయారీకి వినియోగించే నెయ్యిని, సెంట్రల్ స్టోర్‌లో నిల్వ ఉండే సరుకులను ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు పరిశీలించారు. నేతి డబ్బాలను, ఇతర సరుకులను వాటి ఎక్స్పైరీ తేదీలను పరిశీలించారు. ప్యాకింగ్‌కు సిద్ధంగా ఉన్న లడ్డూ ప్రసాదాలను తనిఖీ చేశారు. ప్రసాదాన్ని తిన్నారు. శ్రీవారి క్షేత్రంలో అన్ని విభాగాల్లో ప్రతీరోజూ క్వాలిటీ కంట్రోల్ చెక్‌లు జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సోమేశ్వరస్వామి ఆలయంలో పూజలు

భీమవరం ఎడ్యుకేషన్, సెప్టెంబరు 23 : తిరుపతి లడ్డూ ప్రసాదం అపవిత్రమైన నేపథ్యంలో క్షమించమని వేంకటేశ్వరస్వామిని కోరుతూ జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టారని, సనాతన ధర్మాన్ని రక్షించుకుందామని జనసేన పార్టీ రాష్ట్ర ప్రోటోకాల్ చైర్మన్ మల్లినీడి తిరుమలరావు (బాబీ) అన్నారు. పంచారామ క్షేత్రమైన గునుపూడి ఉమా సోమేశ్వర జనార్దనస్వామి ఆలయంలో 108 కొబ్బరికాయలు కొట్టి పూజలు చేశారు. బాబీ మాట్లాడుతూ తిరుమల పవిత్రతను కాపాడటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. చల్లా రాము, మద్రాసు బాబీ, సాయి, కిషోర్, శ్రీనివాస్, మధు, తదితరులు పాల్గొన్నారు.



నరసాపురంలో ఆందోళన చేస్తున్న నాయకర్, కొత్తపల్లి, పొత్తూరి

దోషుల్ని శిక్షించాలి : ఎమ్మెల్యే నాయకర్

నరసాపురం టౌన్, సెప్టెంబరు 23: తిరుపతి శ్రీవారి లడ్డు ప్రసాదాన్ని కల్తీ చేయడాన్ని నిరసిస్తూ సోమవారం నరసాపురంలో హిందుసంఘాల ఆధ్వర్యంలో భారీ నిరసన ప్రదర్శన చేశారు. వేంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని చేతబట్టి దోషుల్ని శిక్షించాలంటూ నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. ఎమ్మెల్యే నాయకర్, మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, టీడీపీ ఇన్‌చార్జీ రామరాజు, కొవ్వలి నాయుడు, బీజేపీ నాయకులు పీవీఆర్‌ల ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా వందలాది మంది ఈ ఆందోళనలో పాల్గొన్నారు. పట్టణంలోని పలు ఆలయాల అర్చకులు పాల్గొన్నారు. సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద కొద్దిసేపు ధర్నా చేశారు. అనంతరం ఆర్డీవో అంబరీష్‌కు వినతి పత్రం అందించారు.దోషుల్ని కఠినంగా శిక్షించాలని ఎమ్మెల్యే నాయకర్ డిమాండ్ చేశారు. జక్కం శ్రీమన్నారాయణ, కొప్పాడ రవి, కొల్లు పెద్దిరాజు, అత్మూరి నరసయ్య, దొండపాటి స్వామి, కోటిపల్లి వెంకటేశ్వరావు, వలవల నాని, వైఎస్ బాబులు, వన్నెంరెడ్డి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

దెందులూరులో నిరసన

దెందులూరు, సెప్టెంబరు 23 : తిరుమల తిరుపతి ప్రసాదం కుడా కల్తీ చేయడం చాలా దారుణమని దెందులూరు గ్రామానికి చెందిన ప్రగతి విద్యా సంస్థల చైర్మన్ మెటపర్తి రాజా అన్నారు. దెందులూరు మండల కేంద్రం ఎన్‌టీఆర్ విగ్రహం వద్ద విజయనగేష్ డీఈడీ కాలేజీ కరస్పాండెంట్ సుగ్గిశెట్టి నూకరాజు, రామదండు, గ్రామస్తుల ఆధ్వర్యంలో శాంతి యుతంగా నిరసన చేపట్టారు. దీపారాధన చేసి నిరసన నిర్వహించారు. దేవినేని తులసీదాస్, వీరమాచినేని శివాజీ, ఆర్ఎస్ఎస్, బీజేపీ సభ్యులు పాల్గొన్నారు.

వైసీపీకి ఎదురు దెబ్బ



జడ్పీ సమావేశాన్ని స్తంభింప చేయాలని వ్యూహం
తాడేపల్లిగూడెంలో సమావేశం.. జిల్లా ముఖ్య నేతలు హాజరు
సగం మంది జిల్లా పరిషత్ సభ్యులు గైర్హాజరు
మాజీ మంత్రి కొట్టుకు అవమాన భారం
స్థానిక జడ్పీ సభ్యులు దూరం

తాడేపల్లిగూడెం రూరల్, సెప్టెంబరు 23: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. జిల్లా పరిషత్ సమావేశాలను స్తంభింప చేయాలంటూ వైసీపీ వ్యూహం ఆదిలోనే బెడిసి కొట్టింది. సొంత పార్టీ జిల్లా పరిషత్ సభ్యులే ముఖం చాటేశారు. తాడేపల్లిగూడెంలో జిల్లా పరిషత్ సభ్యులతో సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. పార్టీ పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షుడు ముదునూరి ప్రసాద రాజు నేతృత్వంలో సమావేశం జరిగింది. మాజీ మంత్రులు కొట్టు సత్య నారాయణ, కారుమూరి నాగేశ్వరరావు, వేణుగోపాల్, ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్‌లు సమావేశం ఏర్పాటులో కీలకంగా వ్యవహరించారు. అంతర్గతంగా చర్చించుకున్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ గంటా పద్మశ్రీ ఇటీవల వైసీపీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరడంతో తాడేపల్లిగూడెంలో వైసీపీ నిర్వహించిన సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది. జడ్పీలో 48 మంది సభ్యులకు 46 మంది వైసీపీకి చెందినవారు. మిగిలిన ఇద్దరు తెలుగుదేశం పార్టీ తరపున నెగ్గారు. చైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ రాజీనామాతో వైసీపీకి షాక్ తగిలింది. జిల్లా పరిషత్ సభ్యులతో బలప్రదర్శన చేయాలని భావించిన వైసీపీకి సోమవారం సమావేశంలో చుక్కెదురైంది. సమావేశానికి 23 మంది సభ్యులు మాత్రమే హాజరయ్యారు. బలం కూడా తగ్గిపోయింది. చైర్‌పర్సన్ వైపే అత్యధికులు మొగ్గు చూపుతున్నట్టు సమావేశం తీరుతో బట్టబయలైంది. సమావేశానికి హాజరైన తమ పార్టీ జిల్లా పరిషత్ సభ్యులకు రాబోయే సమావేశంలో అనుసరించాల్సిన వ్యూహాలపై నేతలు నూరి పోశారు. అయితే సభ్యుల హాజరు తక్కువగా ఉండడంతో నేతలు కాసింత ఢీలా పడ్డారు. అవిశ్వాసం పెట్టాలంటూ కొందరు సభ్యులు ప్రతిపాదించారు. నిబంధనల మేరకు అవిశ్వాస తీర్మానం చెల్లదంటూ నేతలు వివరించారు. మూడు సమావేశాలకు గైర్హాజరు కావాలంటూ నేతలు సభ్యులకు సూచించారు. దీనివల్ల సభ్యులే సస్పెండ్ అవుతారని తేలడంతో ఆ ప్రతి పాదనను కూడా విరమించుకున్నారు. చివరకు ప్రతి అంశంపై గట్టిగా మాట్లాడి సభను స్తంభింప చేయాలంటూ నేతలు కర్తవ్యబోధ చేశారు. తాడేపల్లిగూడెంలో నిర్వహించిన సమావేశానికి అదే నియోజక వర్గంలో ఉన్న ఇద్దరు జిల్లా పరిషత్ సభ్యులు కూడా హాజరు కాలేదు. వారిద్దరూ మాజీ మంత్రి కొట్టు సత్యనారాయణ నాయకత్వాన్ని వ్యతిరేకిస్తున్నారు. సమావేశానికి అందువల్లే హాజరుకాలేదంటూ ఇప్పుడు అదే పార్టీలో చర్చ నడుస్తోంది. ఇది మాజీమంత్రి కొట్టుకు ఇరకాటంలో పెట్టినట్టయ్యింది.

కీలక నేతలు డుమ్మా

సమావేశానికి వైసీపీ కీలక నేతలు సైతం దూరంగా ఉన్నారు. జిల్లా నుంచి మాజీ ఎమ్మెల్యేలు గ్రంధి శ్రీనివాస్, చెరుకువాడ రంగరాజులు హాజరుకాలేదు. ఇటీవల మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించిన సమావేశానికి కూడా వీరిద్దరూ దూరంగా ఉన్నారు. జిల్లాలో పార్టీ కేడర్‌ను మళ్లీ సమాయత్తం చేసేలా సంకేతాలు పంపేందుకు జిల్లా పరిషత్ సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశానికి కూడా గైర్హాజరయ్యారు. ఇప్పటికే ఏలూరు జిల్లా అధ్యక్షుడు ఆళ్లనాని వైసీపీకి రాజీనామా చేశారు. జిల్లా పరిషత్ చైర్మన్ గంటా పద్మశ్రీ తెలుగుదేశంలో చేరారు.

చిదిమేసిన జలఖడ్గం

క్రైమ్ కార్నర్

కొండరాళ్ల తాకిడికే ఆశ్రం మెడికోల మృత్యువాత
ఇద్దరు విద్యార్థినుల మృతదేహాలు లభ్యం
మరొక విద్యార్థి కోసం గాలింపు



ఈ ప్రవాహ వేగంలోనే కొట్టుకుపోయారు..



గాలిస్తున్న ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు

మారేడుమిల్లి/ ఏలూరు టుటౌన్, సెప్టెంబరు 23: ఆనందంలో మునిగి తేలుతున్న ఆ క్షణాలు.. వారికి చివరి క్షణాలయ్యాయి. వైద్య విద్యతో ఒకరికి ప్రాణదానం చేయాల్సిన వీరిని మృత్యువు.. క్షణాల్లో విగత జీవులుగా మార్చేసింది. అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లికి ఆది వారం ఏలూరు ఆశ్రమ వైద్య కళాశాలకు చెందిన 14 మంది విద్యార్థులు విచ్చేశారు. జలతరంగిణీ జలపాతంలో ఐదుగురు కొట్టుకు పోగా వీరిలో గాయత్రి పుష్ప, చింతా హరిణీప్రియ గాయాలతో బయట పడ్డారు. దీంతో పోలీసులు,ఎన్డీఆర్ఎఫ్, ఏపీఎస్పీ ఆర్ఎఫ్‌కు చెందిన బృందాలు మొత్తం 40 మంది ఆదివారం సాయంత్రం నుంచి మిగిలిన ముగ్గురి కోసం తీవ్రస్థాయిలో గాలించింది. ఆదివారం అర్థరాత్రి విజయ నగరం జిల్లా బొబ్బిలి సమీపంలోని డొంకినవలస గ్రామానికి చెందిన బాలి అమృత (22) మృతదేహాన్ని కనుగొన్నారు. సోమవారం తెల్లవారు జామున ఐదు గంటల సమయంలో బొబ్బిలికి చెందిన కోసిరెడ్డి సౌమ్య(21) మృత దేహాన్ని కనుగొన్నారు. మరొక విద్యార్థి ప్రకాశం జిల్లా మార్కాపురానికి చెందిన చింతకుంట్ల హరిదీప్ (20) ఆచూకీ లభ్యం కాలేదు. రంప చోడ వరం ఐటీడీఏ పీవో సింహాచలం ఆదేశాల మేరకు ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సోమవారం రాత్రివరకు గాలింపు కొనసాగిస్తున్నారు.

జలతరంగిణి విలయ తాండవం

మెడికోలు ఆదివారం మధ్యాహ్నం ఒకటిన్నర -రెండు గంటల మధ్య ఇక్కడ స్నానాలకు దిగారు. అప్పటికే వర్షం మొదలైంది. దీనికితోడు కొండల్లోంచి భారీగా వరదనీరు ముంచెత్తింది. ఒక ఉప్పెన మాదిరిగా విలయతాండవం చేస్తూ ఒక్కసారిగా జలతరంగిణి భయోత్పాతం సృష్టించింది. మొత్తం 14 మంది మెడికోలకుగాను ఐదుగురు చిక్కుకుపోయారు. వీరిలో ఒకరు ఏదోలా బయటపడగా, మరొకరిని సమీ పంలో కాజ్‌వే వద్ద రక్షించారు. ఇక మిగిలిన వారిలో అమృత మృతదేహం జలతరంగిణి నుంచి కొట్టుకుపోయి ఒకటవ కాజ్‌వే దాటిన తర్వాత ఇసుక దిబ్బ వద్ద లభ్యమైంది. ప్రవాహ వేగానికి రాళ్లకు కొట్టుకుపోవడంతో నుదుటి మీద, తలకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో క్షణాల్లోనే మృతి చెందినట్టు భావిస్తున్నారు. సౌమ్య మృతదేహం కూడా అదే ప్రాంతంలోని తుప్పల్లో చిక్కుకుపోయింది. సౌమ్యకు తీవ్ర గాయాలుకావడంతో పాటు ముఖం ఛిద్రమైంది. రాళ్ల దెబ్బలకు తగిన గాయాలకే ఆమె కూడా మృతి చెంది ఉండొచ్చని తెలుస్తోంది. జలఖడ్గంలా వచ్చిన పడిన ప్రవాహం వర్షం తగ్గిన తర్వాత కొద్దిసేపటికే కొంత తగ్గుముఖం పట్టింది. ప్రమాదం జరిగిన సమయంలో ప్రవాహం మొదటి కాజ్‌వే ప్రాంతంలో ఏకంగా ఏడడుగులు పైనే ఉంటుందని చెబుతున్నారు. మళ్లీ సోమవారం మధ్యాహ్నం ఆకస్మికంగా వర్షం కురవడం, జలతరంగిణి వద్ద ఒక్కసారిగా జల ప్రవాహం పెరిగిపోయింది. దాంతో గాలింపు చర్యలను సైతం నిలిపి వేయాల్సి వచ్చింది. సాయంత్రం వర్షం తగ్గాక మరొక విద్యార్థి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. జలతరంగిణి నుంచి పాములేరు వాగు వరకు సుమారు నాలుగు కిలోమీటర్లు ఉంటుంది.

ఇసుక అక్రమ రవాణా..నాలుగు ట్రాక్టర్లు సీజ్

పోలవరం సెప్టెంబరు 23 : పోలవరం మండలంలో ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్న నాలుగు ట్రాక్టర్లను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పవన్ కుమార్ సోమవారం తెలిపారు. పోలవరం మండలం ప్రగడపల్లి గ్రామానికి చెందిన రెండు ట్రాక్టర్లు, పట్టిసీమ గ్రామానికి చెందిన ఒక ట్రాక్టరు, తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం మండలం రాంపాలెం గ్రామానికి చెందిన ఒక ట్రాక్టరుని కొవ్వాడ కాలువ ఇసుక అక్రమ రవాణా చేస్తుండగా దాడులు నిర్వహించి అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు.

ఆగి ఉన్న లారీని ఢీకొన్న కారు.. ఇద్దరికి తీవ్ర గాయాలు

దెందులూరు, సెప్టెంబరు 23 : ఆగి ఉన్న లారీని వెనుక నుంచి కారు వేగంగా ఢీకొన్న ప్రమాదంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. చేబ్రోలు గ్రామం దగ్గర రాచూర్‌కు చెందిన ఇద్దరు న్యాయవాదులు ఏలూరు నుంచి చేబ్రోలు వెళ్తుండగా సత్యనారయణపురం దాటిన తరువాత ఒక ప్రైవేటు హోటల్ సమీపంలో ఆగి ఉన్న లారీని బలంగా ఢీకొనడంతో కారు నడిపే వ్యక్తితో పాటు మరో యువకుడి తీవ్ర గాయాలయ్యాయి. కారు నుజ్జునుజ్జు అయింది. దెందులూరు పోలీసులు వారిని ఏలూరు ఆసుపత్రికి తరలించారు.

విద్యార్థినికి పాము కాటు..బంధువుల ఆందోళన

తాడేపల్లిగూడెం రూరల్, సెప్టెంబరు 23: కళాశాలలో పాముకాటుకు గురైన విద్యార్థిపట్ల యాజమాన్యం ఉదాసీన వైఖరి వల్ల విద్యార్థి తీవ్ర అస్వస్థకు లోనైందని విద్యార్థిని బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు. తాడేపల్లిగూడెంలోని ఓ కళాశాల వద్ద సోమవారం విద్యార్థి బంధువులు ఆందోళన చేపట్టారు. దీనికి సంబంధించి విద్యార్థి బంధువులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఓ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న ఉంగుటూరు మండలం నీలాద్రిపురానికి చెందిన సీహెచ్ వర్షిణి ఈనెల 19న పాముకాటుకు గురైంది. అయితే సిబ్బంది ఆమెను ఆసుపత్రికి తీసుకెళ్లడంలో ఆరు గంటలు ఆలస్యం చేయడంతో విషం బాగా రక్తంలో కలిసిపోవడంతో రెండు డోసుల యాంటి స్నేక్ వీనం చేయాల్సి వచ్చిందని ఆరోపించారు. దీనిపై యాజమాన్యం స్పందించి విద్యార్థుల ప్రాణాలతో ఆటలాడకుండా రేకుల షెడ్‌లో క్లాసులు పెట్టడం మానుకోవాలని డిమాండ్ చేశారు.

ఆరవల్లిలో బంగారం చోరీ

అత్తిలి, సెప్టెంబరు 23 : ఆరవల్లి గ్రామంలో ఇంటిలోకి ప్రవేశించి బీరువాలో ఉన్న 10 కాసులు బంగారం, అరకేజీ వెండి దొంగిలించుకుపోయారు. అత్తిలి మండలం ఆరవల్లి గ్రామానికి చెందిన కర్రి సునీత ఇందిరమ్మ కాలనీలో నివాసం ఉంటున్నది. భర్త సతీష్‌రెడ్డి ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశంలో ఉండగా మూడు సంవత్సరాల నుంచి పిల్లలు, అత్తగారితో కలిసి ఉంటున్నది. ఆదివారం రాత్రి వేరేచోట ఉంటున్న మామయ్య ఇంటికి వెళ్లారు. సోమవారం ఉదయం ఇంటికి వచ్చేసరికి తలుపులు పగులగొట్టి ఉండడంతో లోపలికి వెళ్లి చూసేసరికి బీరువాలో ఉన్న 10 కాసుల బంగారం, అర కేజీ వెండి దొంగిలించుకుపోయినట్లు గుర్తించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ సత్యనారాయణ కేసు నమోదు చేశారు.

పోక్సో కేసులో ఇద్దరికి జీవిత ఖైదు

ఏలూరు క్రైం, సెప్టెంబరు 23 : ఒక మహిళ తనకు ఇద్దరు కుమార్తెలు పుట్టిన తరువాత భర్త మరణించడంతో దగ్గర బంధువును వివాహం చేసుకుంది. అప్పటికే ఆమె కుటుంబ నియంత్ర ఆపరేషన్ చేసుకోవడంతో చేసుకున్న భర్త తనకు మగపిల్లలు కావాలని వేధించడంతో చివరకు తన కుమార్తెలను భర్త వద్దకు పంపించింది. ఈ సంఘటనపై ఏలూరు దిశ పోలీసులు కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చగా వారిద్దరికి జీవిత ఖైదు విధిస్తూ ఏలూరులోని పోక్సో కోర్టు న్యాయమూర్తి ఉమాసునంద సోమవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం ఏలూరు సమీపంలోని వట్లూరుకు చెందిన మహిళకు (32) ఇద్దరు కుమార్తెలు. ఒక కుమార్తె ఇంటర్మీడియట్, ఇంకో కుమార్తె పదో తరగతి చదువుతున్నారు. భర్త చనిపోవడంతో సమీప బంధువును వివాహం చేసుకుంది. ఆమెకు అప్పటికే కుటుంబ నియంత్రణ ఆపరేషన్ జరిగింది. తనకు మగ సంతానం కావాలని ఆమెను వేదించడంతో తనకు బిడ్డ పుట్టే అవకాశం లేదని తన కుమార్తెల ద్వారా సంతానం పొందాలని సూచించింది. బాలికలపై ఆమె భర్త అత్యాచారానికి పాల్పడ్డాడు. అంతేకాకుండా వారిద్దరి చేత ఇంట్లోనే ప్రసవాలు జరిపిం చాడు. పెద్ద కుమార్తెకు ఆడ శిశువు జన్మించగా, చిన్న కుమార్తెకు మగ శిశువు జన్మించి పుట్టిన వెంటనే మరణించాడు. వీరికి ఆ ప్రాంతంలోని సచివాలయ ఏఎన్ఎం ,ఏలూరులోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో పనిచేసే ఒక వ్యక్తి సహకరించారు. అత్యాచారానికి గురైన బాలికలు ఏలూరు దిశ పోలీసులకు తమ బంధువుల సహకారంతో ఫిర్యాదు చేయగా గతేడాది జూలై నెలలో ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్ సీఐ ఇంద్ర శ్రీనివాస్ కేసు నమోదు చేసి భార్య, భర్తలు ఇద్దరినీ అరెస్టు చేశారు. మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ సున్నా మురళీకృష్ణ చార్జిషీటు దాఖలు చేశారు. ఈ కేసు ఏలూరులోని పోక్సో కోర్టులో విచారణ సాగింది. నిందితులు ఇద్దరిపై నేరం రుజువు కావడంతో వారిద్దరికి జీవిత ఖైదు శిక్ష, ఒక్కొక్కరికి 28 వేల రూపాయలు జరిమానా విధిస్తూ పోక్సో కోర్టులో తీర్పు చెప్పారు. సహకరించిన ఇద్దరికీ రెండేళ్ల పాటు సత్‌ప్రవర్తన కల్గి ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. బాధిత బాలికలకు ఒకొక్కరికి 10 లక్షల రూపాయలు నష్టపరిహారం అందించాలని ప్రభుత్వానికి ఉత్తర్వులు ఇచ్చారు. ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ రామాంజనేయులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ బ్రహ్మయ్య వాదించారు.ప్రాసిక్యూషన్‌కు కోర్టు లైజన్ ఆఫీసర్ సుబ్బారావు, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు, మహిళా కానిస్టేబుల్ రమణ, కోర్టు కాని స్టేబుల్ లక్ష్మీనారాయణ సహకరించారు.

అంతర్ జిల్లాల మోటారు సైకిళ్ల దొంగల ముఠా అరెస్టు

రూ.47 లక్షల విలువైన 60 మోటారు సైకిళ్లు స్వాధీనం



స్వాధీనం చేసుకున్న బైక్‌లను పరిశీలిస్తున్న ఏలూరు ఎస్పీ కిశోర్

ఏలూరు క్రైం, సెప్టెంబరు 23 : మారుతీ కారులో సంచరిస్తూ క్షణాల్లో మోటారు సైకిళ్లను అపహరించుకుపోయి తక్కువ ధరలకు విక్రయిస్తున్న ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. ఏలూరు జిల్లా ఎస్పీ కిషోర్ సోమవారం విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఏలూరు కొత్తపేటకు చెందిన పులిగడ్డ జగదీష్‌బాబు (31), ఏలూరు గన్‌బజార్‌కు చెందిన ఆగడం సూర్యప్రకాష్ (18), ఏలూరు మండలం పాలగూడెం జగన్నాథకాలనీకి చెందిన పంజరపు శ్రీనివాస్(18), దెందులూరు మండలం గాలాయిగూడానికి చెందిన బొడ్డు లక్ష్మణ్‌కుమార్ (18), ఏలూరుకు చెందిన ఒక మైనర్ బాలుడు (17)లు ఒక ముఠాగా ఏర్పడి ఏలూరు,పశ్చిమ గోదావరి జిల్లా, కృష్ణా, ప్రకాశం, గుంటూరు జిల్లాలలో మారుతీ 800 కారులో తిరుగుతూ ఎక్కడైనా మోటారు సైకిళ్ళు నిర్మానుష్యంగా పార్కింగ్ చేసి ఉంటే క్షణాల్లో తాళాలు తీసి స్టార్ట్ చేసి చోరీ చేసి తక్కువ ధరకు తాకట్లు పెట్టడం, విక్రయించడం చేస్తున్నారు. జిల్లాలో మోటారు సైకిళ్ళ దొంగతనాలు జరుగుతున్నాయని వాటిపై ప్రత్యేక దర్యాప్తు చేపట్టాలని ఎస్పీ కెపిఎస్ కిషోర్ ఆదేశాలు ఇవ్వడంతో ఏలూరు డీఎస్పీ శ్రావణ్‌కుమార్ పర్యవేక్షణలో పెదవేగి సీఐ వెంకటేశ్వరరావు, దెందులూరు ఎస్ఐ కె.స్వామి వారి సిబ్బంది నిఘా ఏర్పాటు చేసి ఈ ముఠాను అరెస్టు చేశారు. వీరి నుంచి 25 లక్షల రూపాయల విలువైన 31 మోటారు సైకిళ్ళను స్వాధనం చేసుకున్నట్టు ఎస్పీ చెప్పారు. చెడు వ్యసనాలకు బానిస అయిన పులిగడ్డ జగదీష్‌బాబు, మోటారు సైకిల్ మెకానిక్ అయిన ఆగడం సూర్య ప్రకాష్‌తో పాటు వంజరపు శ్రీనివాస్, బొడ్డు లక్ష్మణ్‌కుమార్, పటాన్ నాగూర్‌మేర, చీకట్ల సతీష్ అనే వ్యక్తితో ఒక ముఠాగా ఏర్పడి కారులో వెళ్ళి నేరాలకు పాల్పడుతున్నారు. వీరి నుంచి రికవరీ చేసిన 31 మోటారు సైకిళ్ళల్లో 24 మోటారు సైకిళ్ళు వివిధ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు అయినవని, మరో ఏడు మోటారు సైకిళ్ళ వివరాలు తెలియాల్సి ఉందన్నారు. ప్రతిభ చూపించిన పెదవేగి సీఐ వెంకటేశ్వరరావు, సీఐ రాజశేఖర్, దెందులూరు ఎస్ఐ స్వామి, హెడ్ కాని స్టేబుల్ అమీర్, కానిస్టేబుళ్ళు పండు, చంద్రమౌళి, సీహెచ్ సురేష్, నాగాంజ నేయులు, కనకారావు, హోంగార్డు రవికుమార్‌లను ఎస్పీ అభినందించి నగదు రివార్డులను అందించారు.

గణపవరంలో ఒకరి అరెస్టు..29 మోటారు సైకిళ్లు స్వాధీనం

గణపవరం, సెప్టెంబరు 23: గణపవరం మండలం ముగ్గుళ్ళ గ్రామానికి చెందిన శెట్టి చిన్న(33) చెడు వ్యసనాలకు బానిసై కొయ్యలగూడెం మండలం చొప్పరామన్నగూడెం గ్రామానికి చెందిన చప్పిడి ముసలయ్య అలియాస్ కేసీఆర్ అనే వ్యక్తితో కలిసి వివిధ జిల్లాలో అనేక మోటారు సైకిళ్ళ దొంగతనాలకు పాల్పడ్డాడు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నిడమర్రు సీఐ సుభాష్, సీఐ రాజశేఖర్, గణపవరం ఎస్ఐ మణికుమార్ వారి సిబ్బంది నిఘా ఏర్పాటు చేసి శెట్టి చిన్నాను అరెస్టు చేశారు. అతని నుంచి 22 లక్షల రూపాయల విలువైన 29 మోటారు సైకిళ్ళను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న మోటారు సైకిళ్ళల్లో 15 మోటారు సైకిళ్ళు వివిధ కేసుల్లో పోలీస్ స్టేషన్‌లో నమోదు అయ్యాయని, మిగిలిన 14 మోటారు సైకిళ్ళ వివరాలు తెలియాల్సి ఉందన్నారు. చప్పిడి ముసలయ్యను అరెస్టు చేయాల్సి ఉందన్నారు. గణపవరం ఎస్ఐ ఫణికుమార్, హెడ్‌కానిస్టేబుల్ శంకర్, కానిస్టేబుల్ రాజేష్, కాంతయ్య, రత్న ప్రసాద్, నాగరాజు, హోంగార్డు జగపతులను ఎస్పీ అభినందించారు



ఏలూరు-విజయవాడ నాన్‌స్టాప్ బస్ సర్వీస్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చింతమనేని

ఆర్టీసీ ప్రయాణికులకు ఉత్తమ సేవలు : చింతమనేని

ఏలూరు క్రైం, సెప్టెంబరు 23: ఆర్టీసీ ప్రయాణికులకు ప్రభుత్వం ఉత్తమ సేవలందిస్తుందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. ఏలూరు డిపో నుంచి ఏలూరు - విజయవాడ నాన్‌స్టాప్ సర్వీసులుగా ఐదు కొత్త బస్సులను సోమవారం చింతమనేని ప్రభాకర్ ప్రారంభించారు. ఏలూరు కొత్త బస్టాండ్‌లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతమనేని మాట్లాడుతూ పాత బస్సుల వల్ల ప్రయాణికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, సకాలంలో తమ ప్రయాణాన్ని కొనసాగించలేకపోతున్నారన్నారు. దశలవారీగా కొత్త బస్సులను ప్రవేశపెడుతున్నామన్నారు. కొత్త బస్సులను ప్రవేశపెట్టాన తరువాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని చెప్పారు. జిల్లా ప్రజా రవాణా అధికారి వర ప్రసాదరావు, డిపో మేనేజర్ వాణి, ఎస్టీఐ కెవిఎల్ఆర్ఎన్ కుమారి, సీఐ మురళి పాల్గొన్నారు.

మహిళలపై పెరుగుతున్న అత్యాచారాలు ఆందోళనకరం



సమావేశంలో మాట్లాడుతున్న విజయ

ఏలూరు రూరల్, సెప్టెంబరు 23: రోజు రోజుకు మహిళలపై అత్యాచారాలు, హత్యలు, పెరగడం ఆందోళన కలిగిస్తుందని మహిళా ప్రతినిధులు అన్నారు. పీడీఎస్‌వో, స్త్రీవిముక్తి సంఘటన ఆధ్వర్యంలో సత్రంపాడు ఆదిత్య డిగ్రీ కళాశాలలో కె.రమ అధ్యక్షతన సోమవారం సదస్సు నిర్వహించారు. అధ్యక్షురాలు డాక్టర్ సి.విజయ మాట్లాడుతూ మహిళలపై, పసిపిల్లలపై దారుణంగా అత్యాచారాలు, హత్యలు, లైంగిక దాడులు పెరిగిపోతున్నాయన్నారు. ఇటీవల ఏలూరు దయానంద హాస్టల్లో విద్యార్థులపై లైంగిక దాడి ఘటన జరిగిందని, విష సంస్కృతికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. పీడీఎస్‌వో జిల్లా కార్యదర్శి ఎస్.మోహన్, చిన్ని, జిల్లా నాయకులు, ఆదిత్య కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలి



జేసీకి వినతిపత్రం అందజేస్తున్న డీలర్లు

ఏలూరు రూరల్, సెప్టెంబరు 23: రేషన్ కార్డుల విభజన అంశంతో పాటు కొత్త రేషన్ దుకాణాల ఏర్పాటుతో డీలర్లకు అన్యాయం జరగకుండా చూడాలని రేషన్‌డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు రాజులపాటి గంగాధరరావు కోరారు. జేసీ ధాత్రిరెడ్డిని కలిసి సోమవారం వినతిపత్రం అందజేశారు. హేతుబద్ధీకరణలో భాగంగా రేషన్ దుకాణాలకు కేటాయించిన కార్డులను తగ్గించడం వల్ల తాము నష్టపోతామన్నారు. డిపో నిర్వహణకు ఖర్చులు పోనూ రూ.20వేలు ఆదాయం తగ్గకుండా ప్రతి డీలర్‌కు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. జేసీని కలిసిన వారిలో కృష్ణంరాజు,సిరాజ్, అన్వర్‌భాష, ఆడిబాబు, శివకుమార్, షకీర్, రాంబాబు, నరసింహారావు ఉన్నారు.

చిన వెంకన్న ఆలయంలో స్వచ్ఛతా హీ సేవ



పరిసరాలను శుభ్రం చేస్తున్న ఉద్యోగులు

ద్వారకాతిరుమల, సెప్టెంబరు 23: చిన్న వెంకన్న ఆలయ కేశఖండన శాల వద్ద అధికారులు, సిబ్బంది స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. భక్తులు స్వామివారికి తల నీలాలను సమర్పించే ప్రాంగణం, పరిసరాలను శుభ్రం చేశారు. ప్రథమ చికిత్సా కేంద్రంలో ఆలయ ఉద్యోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఆలయ సిబ్బందికి కామెర్లు సోకకుండా వచ్చేనెల 2న హెపటైటిస్ బి వాక్సిన్ అందజేస్తామన్నారు. ఏఈవో మెట్టపల్లి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో రూ.6.92 లక్షలు దుర్వినియోగం



ఉపాధి పనులపై తనిఖీ నిర్వహిస్తున్న అధికారులు

జీలుగుమిల్లి, సెప్టెంబరు 23 : మండలంలో జరిగిన ఉపాధి హామి పనుల్లో రూ.1,92,191 దుర్వినియోగం జరిగినట్లు డ్వామా పీడీ ఎ.రాము తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో అధికారులు సోమవారం సోషల్ ఆడిట్ నిర్వహించారు. మండలంలో గడచిన ఆర్థిక సంవత్సరానికి సుమారు రూ.11.54లక్షల పనులు జరిగినట్లు డ్వామా పీడీ తెలిపారు. రూ.3,94,600 సంబంధించి సోషల్ ఆడిట్‌లో ఎం.బుక్‌లు సక్రమంగా నమోదు కాలేదన్నారు. పనులపై క్షేత్రస్థాయిలో పరిశీలన జరగలేదని అధికారులు నివేదికలో వెల్లడించారు. సంబంధిత సిబ్బందిని బాధ్యుల్ని చేస్తూ రూ.18,500 ఫైన్ విధించారు. మస్టర్లలో అవకతవకలు జరిగినట్లు ఆడిట్ బృంద సభ్యులు తెలపారు. బాధ్యులపై తగిన చర్యలు ఉంటాయన్నారు. విజిలెన్స్ అధికారి ఎ.విజయలక్ష్మీ, ఏపీడీ దామోదర్, ఎంపీడీవో కెఆర్ఎస్.కృష్ణప్రసాద్, ఏపీవో జాన్ వెస్లీ, ఎస్ఆర్‌పీ, డీఆర్‌పీ, టీఏలు, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

ఐటీడీఏ తీర్పులపై సీబీసీఐడీతో విచారణ జరపాలి



సమావేశంలో మాట్లాడుతున్న రామకృష్ణ

బుట్టాయగూడెం, సెప్టెంబరు 23: ఐటీడీఏ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ఎస్‌డిసి) కార్యాలయ తీర్పులపై సీబీసీఐడీతో విచారణ జరిపించాలని సీపీఎం మండల కమిటీ డిమాండ్ చేసింది. బుట్టాయగూడెంలో సోమవారం జరిగిన సమావేశంలో తెల్లం రామకృష్ణ మాట్లాడుతూ ఎల్‌టీఆర్. భూముల కేసులను ఎటువంటి విచారణ లేకుండా గిరిజనేతరులకు అనుగుణంగా తీర్పులు ఇవ్వడాన్ని ఖండించారు. అధికారులు గిరిజనేతరుల నుంచి డబ్బులు తీసుకుని ఏకపక్ష తీర్పులు ఇచ్చారని ఆరోపించారు. ఎల్‌టీఆర్ భూముల్లో టైటిల్ వెరిఫికేషన్ చేయాలని, తప్పుడు ఆర్డర్లను రద్దు చేయాలని పీవో, ఆర్డీవోకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పోలోజు నాగేశ్వరరావు, కారం బాస్కర్, పొడియం రాజు తదితరులు ఉన్నారు.

ఇసుక సొమ్ము రూ.30లక్షలు పంచాయతీకి జమ చేయాలి

పెదవేగి, సెప్టెంబరు 23: నడిపల్లిలో ఉచిత ఇసుక మాటున ఏడాదిన్నరపాటు సాగిన దందాలో దాదాపు రూ.30లక్షలు సొమ్ము కాజేశారని అదే గ్రామానికి చెందిన పెనుమనూరి సురేష్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ప్రతులను సోమవారం విలేకరులకు అందజేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో పేదల ఇళ్లకు ఉచిత ఇసుక పేరుతో నడిపల్లి గ్రామ పరిధిలోని తమ్మిలేరు నుంచి ఇసుకను తీసుకెళ్లేలా అధికారులు ఆదేశాలు ఇచ్చారు. గ్రామాభివృద్ధికి సర్పంచ్ మేకా అప్పాయమ్మ, ఆమె కుమారుడు రమేష్, గ్రామ కార్యదర్శి కలిసి ఒక్కో ట్రాక్టరుకు రూ.3వేలు వసూలు చేశారు. ఏడాదిన్నరపాటు రూ.30లక్షలు వసూలు చేశారని, ఆ సొమ్ము పంచాయతీ ఖాతాకు జమచేయకుండా వారు స్వాహా చేశారని ఆరోపించారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయిందన్నారు. ఫిర్యాదు పరిష్కారమైందని ఈ నెల 5న కలెక్టరేట్ నుంచి ఫోన్‌చేశారని, విచారణకు ఎవరూ రాలేదని, ఫిర్యాదు పరిష్కారం కాలేదని ఆయన చెప్పారు. పంచాయతీ ఉన్నతాధికారులు సమస్యను పరిష్కరించినట్లు నివేదిక ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. ఉన్నతస్థాయి విచారణ జరిపి సొమ్మును పంచాయతీకి జమ చేయించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

స్టేడియం నిర్వహణ, శిక్షణపై చర్యలు తీసుకోవాలి

ఏలూరు రూరల్, సెప్టెంబరు 23: స్థానిక అల్లూరి సీతారామ స్టేడియం, ఇండోర్ స్టేడియంలకు పూర్వ వైభవం తీసుకురావాలని, అధికారులు సక్రమంగా విధులకు హాజరయ్యేలా చూడాలని కోరుతూ పలువురు క్రీడాకారులు జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డిని కలిసి సోమవారం వినతిపత్రం అందచేశారు. పుట్‌బాల్ జాతీయ క్రీడాకారుడు ఆర్.నాగేశ్వరరావు మాట్లాడుతూ డీఎస్‌డీవో విధులకు సక్రమంగా హాజరుకావడం లేదని, పుట్‌బాల్ కోచ్ సైతం విధులకు హాజరుకాకుండా ఇతరత్రా పనులకు సమయం కేటాయిస్తున్నారని ఆరోపించారు. ఏఎస్ఆర్ స్టేడియంలోని స్విమ్మింగ్‌పూల్, ఇండోర్ స్టేడియం అభివృద్ధికి సుమారు 60లక్షలు మంజూరై ఏడాది గడిచినా ఏ పనులు కూడా నేటికి పూర్తికాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి పని సగంలోనే నిలిచిపోయిందన్నారు. ఇండోర్ స్టేడియంలో హ్యాండ్‌బాల్ కోర్టు నిబంధనలకు వ్యతిరేకంగా కడుతున్నారని, స్టేడియం చుట్టూ చెత్తకుప్పలు, పిచ్చిచెట్లు మొలిచి క్రీడాకారులకు ఆటంకంగా ఉన్నాయని, తక్షణం చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. జేసీని కలిసిన వారిలో కృష్ణ, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.



ఏలూరులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బడేటి చంటి, కుక్కునూరులో టీడీపీ నేతల ప్రచారం, లింగపాలెం మండలంలో కరపత్రాల పంపిణీ, దోసపాడులో నేతల ప్రచారం

అభివృద్ధి దిశగా..

వంద రోజుల పాలన వివరిస్తున్న నేతలు, ఎమ్మెల్యేలు

ఏలూరు టూటౌన్, సెప్టెంబరు 23: కూటమి ప్రభుత్వానికి అభివృద్ధి తప్ప వేరే ధ్యాస లేదని, ఆదర్శవంతమైన పాలనతో నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. 19వ డివిజన్ ఎన్‌టీఆర్ కాలనీలో సోమవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలును ప్రజలకు వివరించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి 100రోజుల కూటమి పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. నగర మేయర్ షేక్ నూర్జహాన్ మాట్లాడుతూ నగరాభివృద్ధికి ఎమ్మెల్యే చంటి పూర్తి మద్దతు ఇస్తున్నారని ప్రసంశించారు. నగర కమిషనర్ ఏ.భానుప్రతాప్, షేక్ మీర, ఎస్.కాశీనరేష్, ఎస్ఎంఆర్.పెదబాబు, దాసరి అంజనేయులు, బొద్దాని శ్రీనివాస్, పైడి వెంకట్, కార్పొరేటర్ వై.నాగబాబు, తదితరులు పాల్గొన్నారు.

● లింగపాలెం: కూటమి ప్రభుత్వంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని నేతలు అన్నారు. బోగోలు, కొణిజర్ల గ్రామాల్లో మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికి కరపత్రాలు అందచేస్తూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లో ప్రగతిని వివరించారు. మునగాల చిన్ని, బొంతు గిరిబాబు, మల్లిశెట్టి రంగారావు, మాదాసు కృష్ణ, పల్లి శ్రీను, ప్రభాకర్‌రావు, నాయకులు, కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

● దెందులూరు: కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీ నేరవేర్చుతుందని దోసపాడు సర్పంచ్ గొరింక ఏసుమణి, ఏసోబు అన్నారు. దోసపాడులో మామంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అమలు చేసిన హామీలు, పథకాలు వివరించారు. అత్తూలూరి శ్రీనివాసరావు, మోదూరి వెంకటేశ్వరావు, నెరుసు గంగరాజు, బొల్లె రాము, గుడిపూడి నాని, అత్తూలూరి చంద్రశేఖర్‌రావు, దారం గంగాధరరావు, గూడిపూడి రాధాకృష్ణ, శేషయ్య తదితరులు ఉన్నారు.

● కామవరపుకోట: పోలాసిగూడెంలో టీడీపీ నాయకులు వంద రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన పనులను వివరిస్తూ బ్రోచర్లను ఇంటింటికి అందచేశారు. ప్రభుత్వ పనితీరును వివరించారు. కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

● పెదపాడు: ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. పెదపాడులో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ కూటమి ప్రభుత్వానికి అండగా నిలిచారన్నారు. ఉప్పలపాటి రాంప్రసాద్, గారపాటి స్టాలిన్, ఘంటశాల వెంకటలక్ష్మి, గుత్తా అనిల్, మోరు శ్రావణి, లావేటి శ్రీనివాసరావు, కుటుంబశాస్త్రి, అక్కినేని వంశీకృష్ణ, బొప్పన బాబ్జి, మరడాని రంగారావు, కొఠారు ఆదిశేషు, బొప్పన సుధ, సైదు సత్యనారాయణ, గారపాటి రామసీత, కొత్తూరు చినబాబు, జరహో, కళ్యాణ్, అధికారులు పాల్గొన్నారు.

● జంగారెడ్డిగూడెం: పట్టణంలో ఇది మంచి ప్రభుత్వం నిర్వహించారు. టీడీపీ నాయకులు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. వార్డులలో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను అందజేశారు. మున్సిపల్ కమిషనర్ జె.నరేంద్ర కుమార్, రావూరి కృష్ణ, తూటిగుంట రాము, మండవ లక్ష్మణరావు, పరిమి సత్తిపండు, అబ్బిన దత్తాత్రేయ, కొండ్రెడ్డి కిషోర్, చెరుకూరి శ్రీధర్, గుమ్మడి ప్రసాద్, బొబ్బర రాజ్‌పాల్‌కుమార్, షేక్ పీరు, వలవల తాతాజీ పాల్గొన్నారు.

● పెదవేగి: ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని ఈనెల 26లోపు అన్ని గ్రామాల్లో పూర్తిచేయాలని ఎంపీడీవో పి.శ్రీనివాస్ అన్నారు. కార్యదర్శులతో ఏర్పాటుచేసిన సమావేశంలో సమీక్షించారు. గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి గోడపత్రికలను అంటించి, కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు. కార్యదర్శులు ప్రసాద్, జితేంద్ర, విజయ్, శ్రీనివాస్, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

● కొయ్యలగూడెం: పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తుందని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. రాజవరంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కూటమి ప్రభుత్వ పాలనలో వంద రోజుల్లోనే ఎంతో ప్రగతిని సాధించామన్నారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు. వివిధ గ్రామాల వైసీపీ సర్పంచ్‌లు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. బొరగం శ్రీనివాస్, కరాటం సాయిబాబు, నారాయణ, గడ్డమనుగు రవికుమార్, రామారావు, సర్పంచ్ చినతుక్కయ్య, కోనా కుమార్, దుగ్గిన శ్రీను, తోట రవి, పారేపల్లి నరేష్, ఎంపీడీవో శ్రీలక్ష్మి, తహసీల్దార్ చల్లన్నదొర, తదితరులు పాల్గొన్నారు.

● ద్వారకాతిరుమల: కూటమి ప్రభుత్వం వందరోజుల్లో అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి ముందుకెళ్తోందని టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జ్ రేగంటి రాంబాబు అన్నారు. జి.కొత్తపల్లిలో ఆయన కూటమి నాయకులతో కలసి కరపత్రాలను పంపిణీ చేశారు. సర్పంచ్ కస్సే శ్రీహరి, జొన్నకూటి అంకాలయ్య, తోటకూర నాగేశ్వరరావు, కస్సే చక్రధర రావు తదితరులు పాల్గొన్నారు. ద్వారకాతిరుమలలో సచివాలయ ఉద్యోగులు ఇంటింటికి తిరుగుతూ వందరోజుల పాలనపై ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టబోయే పథకాలను ప్రజలకు వివరించారు.

● కుక్కునూరు: కూటమి ప్రభుత్వం వంద రోజుల్లోనే ప్రజల కష్టాలను తీర్చే విధంగా ప్రభుత్వం పని చేస్తుందని టీడీపీ మండల అధ్యక్షుడు ములిశెట్టి నాగేశ్వరరావు అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రజలు ప్రభుత్వం చేస్తున్న మంచిపనులకు అండగా ఉండాలని కోరారు. కోటగిరి సత్యనారాయణ, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు ఎం.యుగంధర్, మంత్రి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

● పెదవేగి: మండలంలోని కె.కన్నాపురం, వేగివాడ, తాళ్లగోకవరం, ముండూరు, లక్ష్మీపురం, కొప్పులవారిగూడెం తదితర గ్రామాల్లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, వైద్యసిబ్బందితో కలిసి టీడీపీ నాయకులు ఇంటింటికి తిరిగి వందరోజుల పాలన అంశాలను వివరించారు.

● భీమడోలు: రాష్ట్రాన్ని సంక్షేమం దిశగా తీసుకెళ్తన్న ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా దుద్దేపూడిలో నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులతో ఎమ్మెల్యే పర్యటించారు. ఇంటింటికి వెళ్ళి సంక్షేమా పథకాలను వివరించారు. టీడీపీ, జనసేన, బీజేపీ మండలాధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిరోధానికి ప్రతిజ్ఞ

ఏలూరు అర్బన్, సెప్టెంబరు 23: బాల్య వివాహాల నిరోధంపై సెయింట్ థెరిస్సా మహిళా కళాశాలలో సోమవారం సదస్సు నిర్వహించారు. బాలల హక్కుల కమిషన్ సభ్యుడు జె.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ చిన్న వయస్సులో వివాహం వలన నష్టాలను పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా తెలిపారు. బాల్య వివాహాలను అరికట్టడం సామాజిక బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. ప్రిన్సిపాల్ సిస్టర్ మెర్సీ, చైల్డ్‌రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ జిల్లా కో-ఆర్డినేటర్ వినోద్‌కుమార్, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్‌లో వసతులు కల్పించాలని ఎస్ఎఫ్ఐ వినతి

ఏలూరు రూరల్, సెప్టెంబరు 23: కుక్కునూరు మండలం మాధవరం ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జేసీ ధాత్రిరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. జిల్లా కార్యదర్శి కె.లెనిన్ మాట్లాడుతూ తక్షణం ఆశ్రమ పాఠశాలలో వసతులు కల్పించాలని, సెప్టిక్‌ట్యాంక్ నిండి దుర్వాసన వస్తుందని ఆరోపించారు. కార్యక్రమంలో పవన్ జయంత్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికి సంక్షేమ ఫలాలు

ఏలూరు టూటౌన్, సెప్టెంబరు 23: అర్హులందరికి సంక్షేమ ఫలాలు అందిస్తామని ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. బడేటి క్యాంపు కార్యాలయంలో సోమవారం పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఆర్యవైశ్య ప్రముఖులు శివకృష్ణబ్రహ్మయ్య, నున్నా శ్రీనివాస్, పైడేటి రఘు ఆధ్వర్యంలో వైఎస్సార్ కాలనీకి చెందిన వ్యక్తికి ద్విచక్రవాహనాన్ని అందించారు. అనారోగ్యంతో బాధపడుతున్న కృష్ణకు రూ.20వేలు ఎస్.లక్ష్మీశ్రీహరిత, ఈదుకొండ సాయి శరత్‌కు రూ.20వేలు చొప్పున అందించడంతో చంటి అభినందించారు. చోడే వెంకటరత్నం, కొండేపల్లి రాజు, బీ.బాలాజీ, పెద్దిబోయిన శివప్రసాద్ పాల్గొన్నారు.

రఘురామకృష్ణరాజుపై వెంటనే చర్యలు తీసుకోవాలి

బుట్టాయగూడెం, సెప్టెంబరు 23: ఏలూరుపాడులో అంబేడ్కర్ ఫ్లెక్సిని చించి అవమానించిన ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణరాజుపై చర్యలు తీసుకోవాలని కేవీపీఎస్, అంబేడ్కర్ సంఘాలు సోమవారం ఆందోళన చేశాయి. అందుగుల ఫ్రాన్సిస్ మాట్లాడుతూ ఎమ్మెల్యే రఘురామ కృష్ణరాజు వ్యాఖ్యలు దళితులను రెచ్చగొట్టేలా ఉన్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం వాస్తవా లను గుర్తించి ఎమ్మెల్యే పదవి నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు. ఆడమిల్లి సోమరాజు, కళ్యాం సుందరావు, అందుగుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

లంబాడి హక్కుల పోరాట సమితి కమిటీ ఎంపిక

టి.నరసాపురం, సెప్టెంబరు 23: కృష్ణాపురంలో లంబాడి హక్కుల సంక్షేమ సంఘ గ్రామకమిటీ ఎంపిక సోమవారం నిర్వహించారు. గౌరవ అధ్యక్షులుగా భూక్యా వెంకటేశ్వరరావు, బొద్దు వెంకటేశ్వరరావు, అధ్యక్షుడిగా భూక్యా గాంధీనాయక్, ప్రధాన కార్యదర్శిగా వెంకానాయక్, మహిళా కార్యదర్శిగా దరావతు రాధ, కోశాధికారిగా జరబల చెన్నకేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు వారు తెలిపారు. జిల్లా, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శులు దరావతు రమేష్ నాయక్, భూక్యా రాజా నాయక్ మాట్లాడుతూ 500 జనాభా కలిగిన తండాలను ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలన్నారు. ఎస్టీ బంజారా, లంబాడీ, సుగాలి, గిరిజనుల గ్రామాలు అభివృద్ధికి దూరంగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో పలువురు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఎస్‌టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం

లింగపాలెం, సెప్టెంబరు 23: క్రమపద్ధతిలేని సర్దుబాట్లు వల్ల ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఎస్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ముప్పుడి శామ్యూల్ అన్నారు. ధర్మాజిగూడెంలో టీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు సొంగా నాగేశ్వరరావు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. శామ్యూల్ మాట్లాడుతూ ప్రభుత్వం 30శాతం ఐఆర్ ప్రకటించాలని, క్రమ పద్ధతిలేని సర్దుబాటును ఆపివేయాలన్నారు. టి.నరసింహరావు, కె.శ్రీనివాసరావు, తాతిన ప్రభాకర్‌రావు, జీటీ.స్వామి, కె.అబ్రహం, చంద్రాలు, డి.వేణు, చింతయ్య, తదితరులు పాల్గొన్నారు.

మండలంలో రెవెన్యూ సిబ్బంది పలువురు బదిలీ

టి.నరసాపురం, సెప్టెంబరు 23: తహసీల్దార్ కార్యాలయం పరిధిలో రెవెన్యూ శాఖ అధికారులు డీటీ, వీఆర్వోలు సోమవారం బదిలీ అయ్యారు. డీటీ ఉదయభాస్కర్ జంగారెడ్డిగూడెం బదిలీ అయ్యారు. చింతలపూడిలో రీసర్వే డీటీ డి.కరుణ స్రవంతి టి.నరసాపురం వచ్చారు. 15 పంచాయతీలకు వీఆర్వోలు టి.నరసాపురం 1 జి.పణీంద్రకుమార్, బొర్రంపాలెం 1 ఎం.కళావతి, ఏపీగుంట ఎ.ఆనంద్‌కుమార్, వల్లంపట్ల గన్నెమ్మ, మక్కినవారి గూడెం ఏవీఆర్ ప్రాదరావు, తెడ్లెం ఎం. అంజనేయులు, తిరుమలదేవిపేట ఎస్కేవలీ, బంధంచర్ల బి.పవన్‌కుమార్, రాజోపోతేపల్లి ఎస్.ప్రాద్, బండివారిగూడెం జె.సుభాస్ చంద్రబోస్, వెలగపాడు యు.దత్తు, మర్రిగూడెం కె.సీతారామ రాజు బదిలీ అయ్యారు. జూనియర్ అసిస్టెంట్‌గా గుండె ప్రవీణ్‌కుమార్‌ను మండలానికి బదిలీ చేశారు.

బ్యాంక్ వద్ద రూ.3 లక్షల నగదు సంచి అపహరణ

ఏలూరు క్రైం, సెప్టెంబరు 23: బ్యాంకు నుంచి డ్రా చేసిన రూ.3 లక్షల నగదు సంచిని బయట మోటారుసైకిల్‌కు తగిలించగా గుర్తు తెలియని వ్యక్తులు అపహరించాడు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ కేపీ ఎస్ కిశోర్ కేసు వివరాలను తెలిపారు. ద్వారకాతిరుమల మండలం గుణ్ణం పల్లి గ్రామానికి చెందిన తుమ్మల మహేశ్వరరావు ఈనెల 18న భీమడోలు ఎస్‌బీఐలో మూడు లక్షలు డ్రా చేసుకుని నగదు సంచి మోటారు సైకిల్‌కి తగిలించారు. అంతలోనే గుర్తు తెలియని వ్యక్తి బ్యాగ్‌ను దొంగిలించారు. బాధితుడి ఫిర్యాదుతో భీమడోలు పోలీసులు కేసు నమోదు చేశారు. దర్యాప్తు అనంతరం ఘంటా భీమరాజు, మరో బాలుడిని అరెస్టు చేశామన్నారు. వారి నుంచి రెండు లక్షల 80 వేల రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

వ్యవసాయ సాగులో సాంకేతిక పరిజ్ఞానం

పెదవేగి, సెప్టెంబరు 23: సాంప్రదాయ సాగుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి మెరుగైన దిగుబడులను సాధించడమే పొలం పిలుస్తోంది కార్యక్రమం లక్ష్యమని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. దుగ్గిరాల క్యాంపు కార్యాలయంలో వ్యవసాయాధికారులు, కూటమి నాయకులు, రైతులతో కలిసి పొలం పిలుస్తోంది కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను ఎమ్మెల్యే ప్రభాకర్ సోమవారం ఆవిష్కరించారు. పెట్టుబడికి అనుగుణంగా దిగుబడులను సాధిస్తూ లాభాలను అందుకునే దిశగా రైతులను సన్నద్ధం చేయడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఖరీఫ్, రబీ సీజనులో నాలుగేసి నెలలపాటు పొలం పిలుస్తోంది కార్యక్రమం ఉంటుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని ప్రభాకర్ సూచించారు. ఏడీఏ వై.సుబ్బారావు, ఏవో ఎం.ప్రియాంక, జీవనసంధ్య, ప్రదీప్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు.

● కామవరపుకోట: పొలం పిలుస్తోంది వాల్ పోస్టర్స్‌ను మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీరామకృష్ణ, టీడీపీ మండల అధ్యక్షుడు కిలారు సత్యనారాయణ, రైతుల సమక్షంలో సోమవారం ఆవిష్కరించారు. మండలాల్లో ప్రతీ మంగళ, బుధవారాల్లో వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, శాస్త్రవేత్తలు, ప్రజాప్రతినిధులతో పొలం బాట, పంటల సాగుపై చర్చలు జరుపుతారన్నారు. రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతిక సమాచార పరిజ్ఞానాన్ని చేరువ చేయడం కోసం అమలు చేస్తున్నారన్నారు. ఏవో పవన్‌కుమార్, ఉద్యాన కల్పనాధికారి జి.లక్‌పత్, వజీర్‌ఖాన్, ఘంటా సత్యంబాబు, రెబ్బా పరాత్పరరావు, కటికర్ల నాని, దొడ్డాకుల గంగాధరరావు, పాల్గొన్నారు.

బాలింతలకు పౌష్టికాహారం

కొయ్యలగూడెం, సెప్టెంబరు 23: బాలింతలకు ప్రభుత్వం పౌష్టికాహారాన్ని అందిస్తుందని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. మండలంలోని రాజవరంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన సీమంతం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఆహారాన్ని ప్రజలకు అందించాలని కోరారు. ఈ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీడీపీవో తులసి, సూపర్‌వైజర్ సరస్వతి, అంగన్వాడీ కార్యకర్తలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

డ్రెయినేజీలలో పూడిక తొలగింపు

పోలవరం సెప్టెంబరు 23: కొత్తపట్టిసీమలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ మైగాపుల విజయదుర్గ ఆధ్వర్యంలో సోమవారం యంత్రాలతో డ్రెయినేజీల్లో పూడికతీత తీయించి తూరలు ఏర్పాటు చేశారు. గ్రామంలో పారిశుధ్యంపై కార్యదర్శి అత్తిలి సుబ్రహ్మణ్యం నేతృత్వంలో ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది ఫ్లకార్డులలతో స్వచ్ఛతా హి సేవా ర్యాలీ నిర్వహించి ప్లాస్టిక్ వద్దు గుడ్డ సంచులు ముద్దు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుదాం అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు మైగాపుల దుర్గాప్రసాద్ , అంగన్వాడీలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

గూటాలలో పోలీస్ పల్లె నిద్ర

పోలవరం, సెప్టెంబరు 23: గూటాల గ్రామ సచివాలయంలో డీఎస్పీ ఎం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సీఐ బాల సురేష్‌బాబు, ఎస్ఐ పవన్ కుమార్ పరిణతి కార్యక్రమంలో భాగంగా సోమవారం పల్లెనిద్ర చేశారు. గ్రామస్థులతో పోలీసులు మమేకమై గ్రామ శాంతిభద్రతలు, ఇతర సమస్యల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ సైబర్ నేరాలు, గ్రామంలో దొంగతనాల నివారణకు తీసుకోవలసిన చర్యలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు గ్రామస్థులు పాల్గొన్నారు.

3 నుంచి దసరా మహోత్సవాలు

జంగారెడ్డిగూడెం, సెప్టెంబరు 23: పట్టణంలో గంగానమ్మ ఆలయం వద్ద అక్టోబరు 3 నుంచి దసరా నవరాత్రి మహోత్సవాలను నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అమ్మవారి ఆలయం వద్ద సోమవారం దసరా మహోత్సవాల కరపత్రాలను విడుదల చేశారు. అర్చకులు పెద్దింటి నరసింహాచార్యులు,వాడపల్లి శేషాచార్యులు మాట్లాడుతూ 3 నుంచి 12 వరకు అమ్మవారికి రోజుకో ప్రత్యేక అలంకరణ చేస్తామన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కలగర వీర్రాజు, పిండి రాము, పసుమర్తి సత్యనారాయణ, బవిరిశెట్టి మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

లడ్డూ ప్రసాదం కల్తీ అపచారం



ర్యాలీ నిర్వహిస్తున్న హిందూ రక్షణ సమితి ప్రతినిధులు

చింతలపూడి, సెప్టెంబరు 23: వేంకటేశ్వరస్వామి ఆలయ లడ్డూ ప్రసాదం కల్తీ ఘోర అపచారమని హిందూ ధర్మ రక్షణ సమితి ఆధ్వర్యంలో సోమవారం నిరసన వ్యక్తం చేశారు. సాయిబాబా గుడి నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ జరిపారు. పవిత్రమైన లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడకం ప్రతీ ఒక్కరు నిరసించాలన్నారు. తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. తోటా వెంకట నారాయణ, ప్రసాద్, ఎన్.దుర్గారావు, అంజిబాబు, కొత్తపూడి శేషగిరిరావు, రామచంద్ర పాల్గొన్నారు.

● కొయ్యలగూడెం: టీటీడీ దేవస్థానంలో లడ్డూలో కల్తీ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని టీటీడీ రాష్ట్ర మహిళా ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి గంగిరెడ్ల మేఘలాదేవి కోరారు. హిందువులకు ఆరాధ్యదైవం అయిన వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఇటువంటి పరిణామాలు చోటు చేసుకోవడం బాధకరమన్నరు. దీనిపై ప్రభుత్వం దృష్టి పెట్టి దోషులను కఠినంగా శిక్షించాలని, మనోభావలను కాపాడాలని కోరారు.

టీటీడీలో ధార్మిక సంస్థలకు ప్రాతినిధ్యం కల్పించాలి

పెదవేగి, సెప్టెంబరు 23: తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలిలో ధార్మిక సంఘాల ప్రతినిధులకు ప్రాతినిధ్యం కల్పించాల్సిన ఆవశ్యకత ఉందని బ్రాహ్మణ సేవాసమితి జిల్లా ఉపాధ్యక్షుడు పెనుమాక వాసుదేవ రావు, అన్నారు. కూచింపూడిలో సోమవారం విలేకరులతో మాట్లాడుతూ గడచిన ఐదేళ్ల జగన్‌రెడ్డి పాలనలో ఘోర తప్పిదాలు జరిగాయని తెలుస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకుంఠ వేంకటేశ్వరుడు కొలువైన తిరుమల కొండనే అపవిత్రం చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ‘‘సమగ్రమైన విచారణ జరిపించి, బాధ్యులపై కఠినచర్యలు తీసుకోవాలని ఆయన ముఖ్యమంత్రిని విజ్ఞప్తి చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా టీటీడీ పాలక మండలిలో ధార్మిక సంఘాలు, హిందూమత సంస్థలు, పీఠాధిపతులు, ఆగమశాస్త్ర పండితులకు చోటుకల్పించే దిశగా ఆలోచన చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పిరాట్ల సుబ్రహ్మణ్యశాస్త్రి, శ్రీనివాసశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.



డీఈవో కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న ఆయాలు

వేతనాల కోసం ఆయాల ధర్నా.. నిధుల విడుదల

ఏలూరు అర్బన్, సెప్టెంబరు 23: వేతన బకాయిలకోసం జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్ల క్లీనింగ్ విధులు నిర్వర్తిస్తున్న ఆయాలు డీఈవో కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ధర్నా నిర్వహిస్తున్న రోజునే ఏప్రిల్, మే, జూన్ బకాయిలు విడుదల కావడం విశేషం. నాయకత్వం వహించిన శానిటేషన్ వర్కర్స్ యూనియన్(సీఐటీయు) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దుర్గ, విజయలక్ష్మి మాట్లాడుతూ వేతనాల చెల్లింపునకు బడ్జెట్ రాలేదని చెల్లింపులు జరుగలేదని వివరించారు. చర్చల్లో డీఈవో కార్యాలయ అసి స్టెంట్ డైరెక్టర్లు అవధాని, షరీఫ్, సూపరింటెండెంట్ మోహన్ తదితరులు పాల్గొన్నారు. మూడునెలల బకాయిల చెల్లింపుపై బిల్లులను ఎస్‌బిఐకు పంపించామన్నారు. సోమవారం క్లియరెన్స్ వచ్చినందున వారి ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. జూలై, ఆగస్టు వేతనాల బిల్లులు పంపించామని, నిధులు విడుదలకావాల్సి ఉందన్నారు. చర్చల్లో బి.సోమయ్య, శానిటేషన్ వర్కర్స్ యూనియన్ నాయకులు గౌసియా, అనంతలక్ష్మి, సాబేరా, పూజిత, లక్ష్మి, వరలక్ష్మి, సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

పాలన మాది.. సత్తా మీది

(ఐదో పేజీ తరువాయి)

ప్రభుత్వం అని ఎందుకు అంటున్నామో మీరే చెప్పండంటూ ప్రజల నుంచే సమాధానాలు రాబట్టడం మరో విశేషం. దెందులూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పల్లెపల్లెకు వెళ్ళి వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అధోగతి పాల్చేస్తే తమ కూటమి ప్రభుత్వం ధైర్యం చేసి ఏ కష్టం వచ్చినా, మరేలాంటి నష్టం వచ్చినా ప్రజలకు అండగా నిలుస్తున్నామని వివరిస్తున్నారు. ఏలూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే బడేటి చంటి నగర ప్రాంతంలోని పలు డివిజన్లకు వెళ్ళి ఎన్నికలకు ముందు తామేమి చెప్పామో, అప్పట్లో మీరు, మేము ఎలాంటి ఇబ్బందులను ఎదుర్కొన్నామో తెలుసుకదా.. వాటన్నింటినీ అధిగమించామంటే అదంతా మీ ఆశీర్వాదమేనని ప్రజలకు అభినందనలు తెలియచేయడంలో ముందు వరుసలో ఉన్నారు. నగరంలో ఈ కార్యక్రమానికి భారీ స్పందన లభించడం ఇంకో విశేషం. ఆఖరుకి వైసీపీ నేతలు కూడా ఆ వర్గం, ఈ వర్గం తేడా లేకుండా అన్నిసమావేశాలకు జనం హాజరు కావడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. కైకలూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ స్వయంగా కార్యక్రమాల్లో పాలు పంచుకుని ఈ వంద రోజుల్లోనే పాలన ఏ విధంగా ఉండాలో చేసి చూపిస్తున్నామంటూ వివరిస్తున్నారు. చింతలపూడి నియోజకవర్గంలో ఎమ్మెల్యే రోషన్‌కుమార్ ఎక్కడికక్కడ ప్రతిస్పందిస్తూ అందరికీ కరపత్రాలు ద్వారా వంద రోజుల కూటమి విజయాలను వివరిస్తున్నారు. ఉంగుటూరు నియోజకవర్గంలో ఒకవైపు ఎమ్మెల్యే ధర్మరాజు వంద రోజుల పాలన ప్రచారం పాల్గొంటుండగా సమాంతరంగా టీడీపీ జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు చురుగ్గా పాలు పంచుకుంటున్నారు. వీరిద్దరూ పాల్గొనే సమావేశాలకు కూటమి నేతలతోపాటు పెద్ద ఎత్తున ప్రజలు హాజరవడంతో జనామోదంకు అద్దం పడుతోంది. పోలవరంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సైతం ఇదే రీతిలో ముందుకు సాగుతున్నారు. కూటమి విజయాలను ప్రజలకు వివరించడంలో ఆయన వేగంగా ముందుకు సాగుతున్నారు.

సంక్షిప్త సమాచారం..

- **ఏలూరు రూరల్ :** నాట్యాచార్య కె.వి సత్యనారాయణ పుట్టినరోజు సందర్భంగా ఈనెల 26న కేవీ సత్యనారాయణ ప్రతిభా పురస్కారం యుఎస్ఏకి చెందిన గురుగీతారాజ్ కర్కేరాకు అందచేస్తున్నట్లు వైఎమ్‌హెచ్‌ఏ ప్రతినిధులు తెలిపారు.
- కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజి ప్రొఫెసర్ ఉమా మహేశ్వరరావుపై దాడిచేయడానికి దళితసేన వ్యవస్థాపక అధ్యక్షులు జుజ్జువరపు రవిప్రకాష్ ఖండించారు. ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. డీఆర్వో పుష్పమణికి వినతిపత్రం అందజేశారు.
- **కామవరపుకోట :** కె.ఎస్.రామవరంలో మేడవరపు అశోక్ శ్రీనివాస్ సంతాప సభను నిర్వహించారు. మాజీ ఎంపీ కోటగిరి శ్రీధర్‌బాబు, మాజీ ఎమ్మెల్యేలు దూలం నాగేశ్వరావు, మామిళ్ళపల్లి జయప్రకాష్, కంభం విజయరాజు, మేడూరి రంగబాబు, మిడతా రమేష్‌బాబు అశోక్ చిత్రపటం వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
- **చింతలపూడి :** మున్సిపల్ పారిశుధ్య సిబ్బందికి ఎర్రగుంటపల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో డాక్టర్ అనీల్‌కుమార్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఏరియా ఆసుపత్రిలో డాక్టర్ నారాయణ వైద్య పరీక్షలు చేశారు. చింతలపూడి పరిసర గ్రామ పంచాయతీల్లోపనిచేస్తున్న పారిశుధ్య సిబ్బంది ఈ పరీక్షలు చేయించుకున్నారు.
- **కుక్కునూరు :** బర్లమడుగు గ్రామానికి చెందిన ఎస్.దుర్గయ్య నుంచి 25 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు. సోమవారం నాటుసారాస్థావరాల పై దాడులు జరిపామన్నారు.
- **పెదపాడు :** విద్యార్థులు ర్యాగింగ్‌పై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని సైబర్ సెల్ సీఐ ఎం.సుబ్బారావు తెలిపారు. వట్లూరు సీఆర్ రెడ్డి మహిళా కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్సైలు క్రాంతిప్రియ, మధు వెంకటరాజా పాల్గొన్నారు.
- **లింగపాలెం :** మఠంగూడెంలో పేకాట శిబిరంపై పోలీసులు దాడిచేసి ముగ్గురిని వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.8వేలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై చెన్నారావు తెలిపారు.
- **బుట్టాయగూడెం :** విప్పలపాడు సమీపంలోని ఐటిఐ కళాశాల, ఏకలవ్య మోడల్ స్కూల్ రహదారి పూర్తిగా పాడైపోవడంతో ఐటిఐ విద్యార్థులు శ్రమదానం చేసి బాగుచేసుకున్నారు. ప్రిన్సిపాల్ బి.శివయ్య ఆధ్వర్యంలో దారిని బాగుచేసుకున్నారు.


ఏలూరు-విజయవాడ నాన్‌స్టాప్ బస్ సర్వీస్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చింతమనేని

ఆర్టీసీ ప్రయాణికులకు ఉత్తమ సేవలు : చింతమనేని

ఏలూరు క్రైం, సెప్టెంబరు 23: ఆర్టీసీ ప్రయాణికులకు ప్రభుత్వం ఉత్తమ సేవలందిస్తుందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. ఏలూరు డిపో నుంచి ఏలూరు - విజయవాడ నాన్‌స్టాప్ సర్వీసులుగా ఐదు కొత్త బస్సులను సోమవారం చింతమనేని ప్రభాకర్ ప్రారంభించారు. ఏలూరు కొత్త బస్టాండ్‌లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతమనేని మాట్లాడుతూ పాత బస్సుల వల్ల ప్రయాణికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, సకాలంలో తమ ప్రయాణాన్ని కొనసాగించలేకపోతున్నారన్నారు. దశలవారీగా కొత్త బస్సులను ప్రవేశపెడుతున్నామన్నారు. కొత్త బస్సులను ప్రవేశపెట్టాన తరువాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని చెప్పారు. జిల్లా ప్రజా రవాణా అధికారి వర ప్రసాదరావు, డిపో మేనేజర్ వాణి, ఎస్టీఐ కెవిఎల్ఆర్ఎన్ కుమారి, సీఐ మురళి పాల్గొన్నారు.

మహిళలపై పెరుగుతున్న అత్యాచారాలు ఆందోళనకరం



సమావేశంలో మాట్లాడుతున్న విజయ

ఏలూరు రూరల్, సెప్టెంబరు 23: రోజు రోజుకు మహిళలపై అత్యాచారాలు, హత్యలు, పెరగడం ఆందోళన కలిగిస్తుందని మహిళా ప్రతినిధులు అన్నారు. పీడీఎస్‌వో, స్త్రీవిముక్తి సంఘటన ఆధ్వర్యంలో సత్రంపాడు ఆదిత్య డిగ్రీ కళాశాలలో కె.రమ అధ్యక్షతన సోమవారం సదస్సు నిర్వహించారు. అధ్యక్షురాలు డాక్టర్ సి.విజయ మాట్లాడుతూ మహిళలపై, పసిపిల్లలపై దారుణంగా అత్యాచారాలు, హత్యలు, లైంగిక దాడులు పెరిగిపోతున్నాయన్నారు. ఇటీవల ఏలూరు దయానంద హాస్టల్లో విద్యార్థులపై లైంగిక దాడి ఘటన జరిగిందని, విష సంస్కృతికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. పీడీఎస్‌వో జిల్లా కార్యదర్శి ఎస్.మోహన్, చిన్ని, జిల్లా నాయకులు, ఆదిత్య కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలి


జేసీకి వినతిపత్రం అందజేస్తున్న డీలర్లు

ఏలూరు రూరల్, సెప్టెంబరు 23: రేషన్ కార్డుల విభజన అంశంతో పాటు కొత్త రేషన్ దుకాణాల ఏర్పాటుతో డీలర్లకు అన్యాయం జరగకుండా చూడాలని రేషన్‌డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు రాజులపాటి గంగాధర రావు కోరారు. జేసీ ధాత్రిరెడ్డిని కలిసి సోమవారం వినతిపత్రం అందజేశారు. హేతుబద్ధీకరణలో భాగంగా రేషన్ దుకాణాలకు కేటాయించిన కార్డులను తగ్గించడం వల్ల తాము నష్టపోతామన్నారు. డిపో నిర్వహణకు ఖర్చులు పోనూ రూ.20వేలు ఆదాయం తగ్గకుండా ప్రతి డీలర్‌కు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. జేసీని కలిసిన వారిలో కృష్ణంరాజు,సిరాజ్, అన్వర్‌భాష, ఆడిబాబు, శివకుమార్, షకీర్, రాంబాబు, నరసింహరావు ఉన్నారు.

చిన వెంకన్న ఆలయంలో స్వచ్ఛతా హీ సేవ


పరిసరాలను శుభ్రం చేస్తున్న ఉద్యోగులు

ద్వారకాతిరుమల, సెప్టెంబరు 23: చిన్న వెంకన్న ఆలయ కేశ ఖండన శాల వద్ద అధికారులు, సిబ్బంది స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. భక్తులు స్వామివారికి తల నీలాలను సమర్పించే ప్రాంగణం, పరిసరాలను శుభ్రం చేశారు. ప్రథమ చికిత్సా కేంద్రంలో ఆలయ ఉద్యోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఆలయ సిబ్బందికి కామెర్లు సోకకుండా వచ్చేనెల 2న హెపటైటిస్ బి వాక్సిన్ అందజేస్తామన్నారు. ఏఈవో మెట్టపల్లి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో రూ.6.92 లక్షలు దుర్వినియోగం


ఉపాధి పనులపై తనిఖీ నిర్వహిస్తున్న అధికారులు

జీలుగుమిల్లి, సెప్టెంబరు 23 : మండలంలో జరిగిన ఉపాధి హామి పనుల్లో రూ.1,92,191 దుర్వినియోగం జరిగినట్లు డ్వామా పీడీ ఎ.రాము తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో అధికారులు సోమవారం సోషల్ ఆడిట్ నిర్వహించారు. మండలంలో గడచిన ఆర్థిక సంవత్సరానికి సుమారు రూ.11.54లక్షల పనులు జరిగినట్లు డ్వామా పీడీ తెలిపారు. రూ.3,94,600 సంబంధించి సోషల్ ఆడిట్‌లో ఎం.బుక్‌లు సక్రమంగా నమోదు కాలేదన్నారు. పనులపై క్షేత్రస్థాయిలో పరిశీలన జరగలేదని అధికారులు నివేదికలో వెల్లడించారు. సంబంధిత సిబ్బందిని బాధ్యుల్ని చేస్తూ రూ.18,500 ఫైన్ విధించారు. మస్తర్లులో అవకతవకలు జరిగినట్లు ఆడిట్ బృంద సభ్యులు తెలపారు. బాధ్యులపై తగిన చర్యలు ఉంటాయన్నారు. విజిలెన్స్ అధికారి ఎ.విజయలక్ష్మి, ఏపీడీ దామోదర్, ఎంపీడీవో కెఆర్ఎస్.కృష్ణప్రసాద్, ఏపీవో జాన్ వెస్లీ, ఎస్ఆర్‌పీ, డీఆర్‌పీ, టీఏలు, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయం అసిస్టెంట్ కమిషనర్ బదిలీ

ముదినేపల్లి, సెప్టెంబరు 23 : సింగరాయపాలెం - చేవూరుపాలెం సెంటర్‌లోని వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ నేల సంధ్య ఎన్టీఆర్ జిల్లా నెమలి వేణుగోపాలస్వామి దేవస్థానానికి బదిలీ అయ్యారు. విజయవాడ సివి.రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ సత్రం ఏసీ రుద్రరాజు గంగాశ్రీదేవి సింగరాయపాలెం సుబ్రహ్మణ్యే శ్వరస్వామి దేవస్థానం ఏసీగా నియమితులయ్యారు. సోమవారం దేవదాయశాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు.

శోభనాచల ఆలయ ఈవో..

ఆగిరిపల్లి, సెప్టెంబరు 23:ఆగిరిపల్లి శోభనాచల లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన ఈవో సురేష్‌బాబు. తూర్పుగోదావరి జిల్లా రాజానగరానికి బదిలీ అయ్యారు. పశ్చిమగోదావరి, గోపాల ఆంజనేయస్వామి ఈవో సిహెచ్ సాయి, ఆగిరిపల్లి దేవస్థానానికి బదిలీ చేశారు. ఈ బదిలీలు దేవస్థాన కమిషనర్ వారి ఆదేశానుసారం జరిగినట్లు తెలిపారు.

అసిస్టెంట్ ఎంవీఐగా కృష్ణవేణి

నూజివీడుటౌన్, సెప్టెంబరు 23: అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్‌గా ఎంటీవీ కృష్ణవేణి నియమితులయ్యారు. సాధారణ బదిల్లో భాగంగా ఏలూరు డీటీసీలో పని చేస్తున్న ఆమెను నూజివీడు యూనిట్ ఆఫీసుకు బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.

పాలన మాది.. సత్తా మీది

(ఐదో పేజీ తరువాయి)

ప్రభుత్వం అని ఎందుకు అంటున్నామో మీరే చెప్పండంటూ ప్రజల నుంచే సమాధానాలు రాబట్టడం మరో విశేషం. దెందులూరు నియోజక వర్గంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పల్లెపల్లెకు వెళ్ళి వైసీపీ ప్రభు త్వం రాష్ట్రాన్ని అధోగతి పాల్చేస్తే తమ కూటమి ప్రభుత్వం ధైర్యం చేసి ఏ కష్టం వచ్చినా, మరెలాంటి నష్టం వచ్చినా ప్రజలకు అండగా నిలుస్తు న్నామని వివరిస్తున్నారు. ఏలూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే బడేటి చంటి నగర ప్రాంతంలోని పలు డివిజన్లకు వెళ్ళి ఎన్నికలకు ముందు తామేమి చెప్పామో, అప్పట్లో మీరు, మేము ఎలాంటి ఇబ్బందులను ఎదుర్కొన్నామో తెలుసుకదా.. వాటన్నింటినీ అధిగమించామంటే అదంతా మీ ఆశీర్వాదమేనని ప్రజలకు అభినందనలు తెలియచేయడంలో ముందు వరుసలో ఉన్నారు. నగరంలో ఈ కార్యక్రమానికి భారీ స్పందన లభించడం ఇంకో విశేషం. ఆఖరుకి వైసీపీ నేతలు కూడా ఆ వర్గం, ఈ వర్గం తేడా లేకుండా అన్నిసమావేశాలకు జనం హాజరు కావడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. కైకలూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ స్వయంగా కార్యక్రమాల్లో పాలు పంచుకుని ఈ వంద రోజుల్లోనే పాలన ఏవిధంగా ఉండాలో చేసి చూపిస్తున్నామంటూ వివరిస్తున్నారు. చింతలపూడి నియోజకవర్గంలో ఎమ్మెల్యే రోషన్‌కుమార్ ఎక్కడికక్కడ ప్రతిస్పందిస్తూ అందరికీ కరపత్రాలు ద్వారా వంద రోజుల కూటమి విజయాలను వివరిస్తున్నారు. ఉంగుటూరు నియోజకవర్గంలో ఒకవైపు ఎమ్మెల్యే ధర్మరాజు వంద రోజుల పాలన ప్రచారం పాల్గొంటుండగా సమాంతరంగా టీడీపీ జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు చురుగ్గా పాలు పంచుకుంటున్నారు. వీరిద్దరూ పాల్గొనే సమావేశాలకు కూటమి నేతలతోపాటు పెద్ద ఎత్తున ప్రజలు హాజరవడంతో జనామో దంకు అద్దం పడుతోంది. పోలవరంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సైతం ఇదే రీతిలో ముందుకు సాగుతున్నారు. కూటమి విజయాలను ప్రజలకు వివరించడంలో ఆయన వేగంగా ముందుకు సాగుతున్నారు.


మట్టగుంట, మండవల్లిలో, పెంచికలమర్రు, చీపురుగూడెంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో కరపత్రాలను పంపిణీ చేస్తున్న కూటమి నాయకులు

టీడీపీతోనే బీసీల అభివృద్ధి

ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో టీడీపీ నాయకులు

కలిదిండి/మండవల్లి/ముదినేపల్లి/కైకలూరు/చాట్రాయి/ముసునూరు, సెప్టెంబరు 23 : టీడీపీ పాలనలోనే బీసీల అభివృద్ధి జరుగుతుందని టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి అంగ్రాజు శ్రీనివాస్ అన్నారు. సోమవారం కలిదిండి మండలం మట్టగుంటలో టీడీపీ నాయకులు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఈ వంద రోజుల్లో ప్రభుత్వం సాధించిన విజయాలను వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో బీసీలను విస్మరించిందన్నారు. బీసీ డిక్లరేషన్‌తో బీసీల పక్షపాతిగా టీడీపీ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. టీడీపీ నాయకులు నాగిడి వీరబ్రహ్మం, అంగ్రాజు దుర్గారావు, వడుగు గణపతి, మోకా రామకృష్ణ, పెదశింగు చంద్రరాజు, కొల్లాటి గోకనేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి సాయితేజ, వీఆర్వో ఏడుకొండలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

● మండవల్లిలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎన్డీయే నాయకులు బండి రంగారావు, గంగునేని వరప్రసాద్ ఆధ్వర్యంలో వేర్వేరుగా నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. బండి దివాకర్, తానంకి సాయి, షేక్ మీరావలి, సచివాలయం సిబ్బంది, పి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

● వైసీపీ ప్రభుత్వ హయాంలో అస్తవ్యస్తమైన అన్ని వ్యవస్థలను తిరిగి గాడిలో పెడుతూ ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అందించడమే ధ్యేయంగా ఎన్‌డీఏ ప్రభుత్వం పని చేస్తోందని కైకలూరు నియోజకవర్గ టీడీపీ సమన్వయ కమిటీ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు, కో-కన్వీనర్ కొడాలి వినోద్ అన్నారు. ముదినేపల్లి మండలం వణుదుర్రులో ఇంటింటా కరపత్రాలను పంపిణీ చేశారు. టీడీపీ జిల్లా కార్యదర్శి పోసిన పాండు రంగారావు, జనసేన మండల కన్వీనర్ వీరంకి వెంకటేశ్వరరావు, జిల్లా సంయుక్త కార్యదర్శి నానాజీ, గ్రామ టీడీపీ నాయకులు వీరమల్లు రామ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

● కైకలూరు ఇస్లాంపేటలోని 124వ బూత్, వెలమపేటలోని 126వ బూత్‌లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తిచేసుకున్న సందర్భంగా అందించిన సంక్షేమ పథకాలను వివరించి స్టిక్కర్లను పంపిణీ చేశారు. టీడీపీ నాయకులు పోలవరపు లక్ష్మీరాణి, ఎండీ జానీ, సయ్యద్ బాషీద్, పైడిమర్రి రాధాకృష్ణ, గఫూర్, వీరాబత్తిన సుధా, తదితరులు పాల్గొన్నారు. కొల్లేరు గ్రామాలైన పెంచికలమర్రు, వడ్లకూటితిప్ప గ్రామాల్లో రాష్ట్ర వడ్డీసాధికారిక సమితి కన్వీనర్ బలే ఏసురాజు ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు స్టిక్కర్లను అతికించారు. జనసేన నాయకుడు కొల్లి వరప్రసాద్, కూటమి నేతలు జయమంగళ సుబ్బరాజు, జల్లూరి చిన్నవెంకన్న, ఘంటసాల నాగార్జున, సైదు తాతారావు, ఘంటసాల బాలాజీ, అధికారులు పాల్గొన్నారు.

● అభివృద్ధి సంక్షేమానికి సమ ప్రాధాన్యత ఇచ్చి స్వర్ణాంధ్ర ప్రదేశ్‌ను సాకరం చేయటం కూటమి ప్రభుత్వానికే సాధ్యమని కృష్ణామిల్క్ యూనియన్ డైరక్టర్ బొట్టు రామచంద్రరావు, మండల టీడీపీ నాయకులు బొట్టు లక్ష్మణరావు, మాదాసు చంద్రకళ అన్నారు. చాట్రాయి మండలంలోని చీపురుగూడెం, జనార్ధనవరం గ్రామాల్లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కూటమి నాయకులు కార్యకర్తలు ఇంటింటికి వెళ్ళి 100 రోజుల పాలనలో అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రం సర్వనాశనం అయ్యిందని, అయినా సీయం చంద్రబాబు తన పాలనా దక్షతతో మళ్ళీ రాష్ట్రానికి పూర్వ వైభవం తేవటానికి శ్రమిస్తున్నారని, ప్రజలందరూ అండగా నిలవాలన్నారు. టీడీపీ నాయకులు మందలపు జగదీష్, తమ్మిశెట్టి లక్ష్మణరావు, పాపోతు రాంబాబు, నాగమల్లి వెంకటేశ్వరరావు, చిట్టిబాబు, రత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

● కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందిస్తుందని సర్పంచ్ గద్దల సుహాసిని మోహన్‌రావు, గ్రామ పార్టీ అధ్యక్షులు మొక్కపాటి వెంకటరామారావు అన్నారు. ముసునూరు మండలం కాట్రేనిపాడు, కొర్లకుంట గ్రామాల్లో ఇది మంచి ప్రభుత్వం కార్యాక్రమాన్ని నోడల్ అధికారులు ఎంఈవో బి.వి.ఎస్ సుబ్బారావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ సత్యప్రసాద్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు, అధికారులు కూటమి ప్రభుత్వం వందరోజుల పాలనలో అమలు చేసిన హామీలు వివరిస్తూ, కరపత్రాలను అందజేసి, ప్రతి ఇంటికి స్టిక్కర్ వేశారు. ఐదేళ్ల వైసీపీ అసమర్థత పాలనలో రాష్ట్రం అప్పులపాలై, అభివృద్ధి కుంటుపడిందని టీడీపీ నాయకులు విమర్శించారు. నాయకులు పొల్సూరి మహేంద్ర వర్మ, రాపర్ల ప్రతాప్, సూర్యదేవర శ్రీనివాసరావు, ఎంపిడివో జి.రాణి, ఈవోపీఆర్డీ ఏస్వీ శ్రీనివాసరావు, కార్యదర్శులు ఆరేపల్లి వెంకటేశ్వరావు, రాకేశ్, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి పార్థసారథి శ్రీకారం


అభివృద్ధి పనుల నిర్మాణ శిలాఫలకం ఆవిష్కరిస్తున్న మంత్రి

నూజివీడు, సెప్టెంబరు 23: మండలంలో సుంకొల్లు, యనమదల, బత్తులవారిగూడెం గ్రామాల్లో 43.50 లక్షలతో చేపట్టే పనులకు మంత్రి కొలుసు పార్థసారథి సోమవారం శంకుస్థాపన చేశారు. యనమదల, సుంకొల్లు, బత్తులవారిగూడెంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిని పట్టాలు ఎక్కించడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిర్విరామ కృషిచేస్తున్నారన్నారు. ఒకపక్క రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలు, మరోపక్క ప్రజాసంక్షేమంపై ప్రభుత్వం దృష్టిసారించి సమన్యాయం చేస్తోందన్నారు. నూజివీడు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని, ఎక్కడా తాగునీటి సమస్య లేకుండా చూస్తానన్నారు. గతంలో మూతపడిన పరిశ్రమలను పునఃప్రారంభించి యువతకు ఉద్యోగావకాశాలను మెరుగుపరుస్తానని మంత్రి తెలిపారు. గ్రామాల్లో పలు సమస్యలను గ్రామస్తులు, మంత్రి దృష్టికి తీసుకురాగా వెంటనే పరిష్కరించమని సంబంధిత అధికారులకు అక్కడికక్కడే మంత్రి ఆదేశాలు ఇచ్చారు.

సుంకొల్లు గ్రామంలో ఉపాధిహామీ పనుల్లో రూ.24లక్షల మేరకు అవకతవకలు జరిగాయని, నూజివీడు మండలంలో వివిధ గ్రామాల్లో మరో రూ.64 లక్షల ఉపాధిహామీ పథకం నిధులు దుర్వినియోగమైనట్లు ఆరోపణలు వచ్చాయి. నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపి సంబంధిత అధికారులపై కేసులు పెట్టడమే కాక నిధులను రికవరీ చేయాలని డ్వామా పీడీని ఆదేశించారు. తహసీల్దార్, ఎంపీడీవో, నూతక్కివేణు, గద్దె రఘు, కె.శ్రీను, ముసునూరి రాజా, ఎం.ఎన్ సత్యనారాయణ, అధికారులు పాల్గొన్నారు.

వడ్లమానులో పోలీసుల పల్లె నిద్ర


పల్లెనిద్ర సందర్భంగా మాట్లాడుతున్న సీఐ

ఆగిరిపల్లి, సెప్టెంబరు 23: మండలంలోని వడ్లమానులో సీఐ కె.రామకృష్ణ, ఎస్సై శుభశేఖర్ సోమవారం పల్లెనిద్ర నిర్వహించారు. సీఐ రామకృష్ణ మాట్లాడుతూ సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రైజ్‌లు వచ్చాయని, ఓటీపీ చెప్పమని మెసేజ్‌లకు ఆకర్షితులు కావద్దని, 1930కి ఫోన్‌చేసి తెలియచేయాలని సూచించారు. ప్రజలు ఆపదలో ఉంటే 112కి కాల్‌చేస్తే 15నిమిషాల వ్యవధిలో సహాయం లభిస్తుందన్నారు. దొంగతనాల నివారణకు గ్రామాల్లో తారసపడే కొత్త వ్యక్తుల సమాచారం పోలీసులకు ఇవ్వాలన్నారు.

బాణసంచా అక్రమ నిల్వలు స్వాధీనం


పోలీసులు స్వాధీనం చేసుకున్న బాణసంచా

చాట్రాయి, సెప్టెంబరు 23: మండలంలోని చనుబండలోని కిరాణా దుకాణంలో నిల్వ ఉంచిన రూ 30 వేలు విలువైన బాణసంచాను ఆదివారం రాత్రి స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు. బాణసంచా అక్రమ తయారీ, అమ్మకాల నిరోధానికి తనిఖీ నిర్వహిస్తున్న క్రమంలో బాణసంచా నిల్వలు పట్టుకున్నట్లు ఎస్సై చెప్పారు. దుకాణం నిర్వహకుడు మణికంఠపై కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

ఫోన్‌లో దుర్భాషలాడాడని యువకుడిపై దాడి

నూజివీడు టౌన్, సెప్టెంబరు 23: ఫోన్‌లో దుర్భాషలాడాడని యువకుడిని తాళ్ళతో కట్టి కారులో పోలీస్‌స్టేషన్‌కు తరలించిన సంఘటన తుక్కులూరులో సోమవారం జరిగింది. రూరల్ ఎస్సై రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం తుక్కులూరుకు చెందిన అచ్చి నాగరాజు అదే గ్రామానికి చెందిన అన్నే సురేష్‌ను ఫోన్‌లో దుర్భాషలాడాడు. సురేష్ అతడిని కొట్టి కారులో పోలీస్‌స్టేషన్‌కు తరలించాడు. ఈ సంఘటన సోషల్‌మీడియాలో వైరల్ అయింది. నాగరాజు బంధువుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు సీఐ సురేష్ తెలిపారు.

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

నూజివీడుటౌన్, సెప్టెంబరు 23: కార్మిక చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్‌లను తక్షణం రద్దు చేయాలని ఏఐటీయుసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చలసాని వెంకట రామారావు డిమాండ్ చేశారు. చిన్న గాంధీ బొమ్మ సెంటర్లో ఏఐటీయుసీ, సీఐటీయుల సంయుక్త ఆధ్వర్యంలో లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరుతూ నిరసన ప్రదర్శన చేశారు.

ట్రిపుల్ ఐటీలో ఘనంగా ఫ్రెషర్స్‌డే


ఫ్రెషర్స్‌డేలో పాల్గొన్న విద్యార్థులు

నూజివీడు, సెప్టెంబరు 23: ట్రిపుల్ ఐటీలో ఆదివారం రాత్రి జస్ట్ -2కే 24పేరుతో ఫ్రెషర్స్‌డే ఘనంగా జరిగింది. జూనియర్ విద్యార్థులకు ఆర్జీయూకేటీ విశిష్టతను సీనియర్లు వివరించారు. విద్యార్థులు నృత్య సంగీత ప్రదర్శనతో సీనియర్, జూనియర్లు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. అధ్యాపక సిబ్బంది ఎ.బ్రహ్మస్వాములు, దుర్గాభవాని, డి.వి వేణుగోపాల్, ఫ్యాకల్టీ కన్వీనర్ డి.వి నాగార్జునాదేవి, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ అప్పారావు, ఆర్ట్స్ డిపార్ట్‌మెంట్ హెడ్ ఎం.శ్రీధర్, పీయూసీ ఫ్యాకల్టీ తదితరులు పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది.

ఎస్సీ వర్గీకరణను అడ్డుకోవడమే మాలల లక్ష్యం

చాట్రాయి, సెప్టెంబరు 23: ఎస్సీ వర్గీకరణను అడ్డుకోవటమే లక్ష్యంగా మాల జాతి మొత్తం పోరాటం చేయాలని హైకోర్టు అడ్వకేట్ పాలేటి ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. చాట్రాయిలో సోమవారం జరిగిన మండల స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్రిమిలేయర్ అమలుతో రిజర్వేషన్లు తీసివేయడానికి అధికార పార్టీలు ప్రయత్నిస్తున్నాయని, దీనిని ఐక్యంగా ప్రతిఘటించాలన్నారు. మాలల పిల్లల భవిష్యత్తు కోసం రిజర్వేషన్లు కాపాడుకోవలసిన అవశ్యకత ఉందన్నారు. నత్తా నాగేశ్వరరావు, నక్కా రాము మాట్లాడుతూ అంబేడ్కర్ ఇచ్చిన హక్కును కాపాడుకోవటానికి ఉద్యమించాలన్నారు. మాల సంఘం నాయకులు దారా రాజు, బుర్రి రమేష్, విజయరాజు, గత్తం రాజు, వినోద్, మేడా రాము వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

ముసునూరు, సెప్టెంబరు 23: ప్రభుత్వం అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకంలో విద్యార్థులకు నాణ్యతతో కూడిన రుచికరమైన భోజనాన్ని అందించాలని ఎస్ఎంసీ చైర్మన్ నీలికొండ రాజా, టీడీపీ యువనేత రంగు శ్రీనివాసరావు అన్నారు. సోమవారం రమణక్కపేట జడ్పీపాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని వారు తనిఖీ చేశారు. భోజన నాణ్యత, రుచిపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. హెచ్ఎం రామకృష్ణారావు, టీడీపీ నాయకులు రంగు మల్లేశ్వరావు, దత్తుడు, నోబుల్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అంకమ్మ దేవాలయ నిర్మాణంలో వివాదం

నూజివీడుటౌన్, సెప్టెంబరు 23: పోతిరెడ్డిపల్లిలో అంకమ్మ దేవాలయం నిర్మాణ విషయంలో వివాదం తలెత్తడంతో ఉద్రిక్తత నెలకొంది. గత నెలలో గౌడ బజారులో ఆలయ నిర్మాణంకు శంకుస్థాపన జరగగా రెండు కుటుంబాల వారు పిల్లర్లను తొలగించారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని మరీదు శివరామకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. నూజివీడు రూరల్ సీఐ రామకృష్ణ ఇతర సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.


ముదినేపల్లిలో దళిత సంఘాల రాస్తారోకో, ముదినేపల్లిలో బాబూరావు గృహ నిర్బంధం, మండవల్లి పోలీసుస్టేషన్‌లో అంబేడ్కర్ అసోసియేషన్ ఫిర్యాదు

దళిత సంఘాల నేతల రాస్తారోకో

ముదినేపల్లి, సెప్టెంబరు 23: అంబేడ్కర్‌ను అవమానించే రీతిలో ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు ప్రవర్తించారని నిరసన వ్యక్తం చేస్తూ దళిత సంఘాల నాయకులు సోమవారం ముదినేపల్లిలో నల్ల బ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. దళిత సంఘాల జిల్లా నాయకులు భూపతి రవీంద్ర బాబు, మద్దాల వెంకటేశ్వరరావు, మొవ్వ ఫణీంద్ర, పొడపాటి సుధీర్, మదిరి పార్థసారథి, గంటా కోటేశ్వరరావు, పాగోలు విజయ్ తదితరుల నాయకత్వంలో సంఘాల కార్యకర్తలు, అంబేడ్కర్ యూత్ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజుపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి, బస్ స్టేషన్ సమీపంలోని అంబేడ్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు.

● ముదినేపల్లి: ఏలూరు పాడులో అంబేడ్కర్ ఫ్లెక్సీని ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు చించివేయడాన్ని నిరసిస్తూ సోమవారం దళిత సంఘాలు తల పెట్టిన చలో కలెక్టరేట్ కార్యక్రమానికి వెళ్లకుండా ముదినేపల్లిలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు సేవా నాగ జగన్ బాబూరావును పోలీసులు గృహ నిర్బంధంలో ఉంచారు. సోమవారం వేకువ జామునే బాబూరావుకు నిరసన కార్యక్రమానికి వెళ్లవద్దని ఎస్ఐ వెంకట్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది నోటీసులు అందజేసి హౌస్ అరెస్టు చేశారు. అనంతరం బాబూరావుతోపాటు మాదిగ దండోరా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏసుపోగు దానియేలు, మాలమహానాడు జిల్లా అధ్యక్షులు చీలి లావణ్య, నాయకులు దాసరి మణి, గరికిముక్కు రాజేశ్, దాకారపు నాగరాజు మీడియాతో మాట్లాడుతూ అంబేడ్కర్‌ను అవమానించిన రఘురామ కృష్ణంరాజుపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

● మండవల్లి: అంబేడ్కర్ ఫ్లెక్సీని ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు చించడాన్ని నిరసిస్తూ అంబేడ్కర్ అసోసియేషన్ మండవల్లి కార్యవర్గ సభ్యులు మండవల్లి పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మండవల్లి సెంటర్‌లోని బాబాసాహెబ్ విగ్రహం వద్ద బీఆర్ అంబేడ్కర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు కె.శాంతరాజు, ఎల్ఎస్ భాస్కరరావు, పాగోలు అభిషే, గోరికం గాంధీ, కె.రవివరప్రసాద్, గాలి నాగయ్య, తదితరులు నిరసన వ్యక్తం చేశారు. రఘురామకృష్ణరాజుపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని నినాదాలు చేశారు. జ్యోతిరాజు, డేవిడ్, ఆంటోని, నాగార్జున, ఆంజనేయులు, జోజి, బాబురావు, నాగేశ్వరరావు, తంబి తదితరులు పాల్గొన్నారు.

జార్ఖండ్‌లో తక్కెళ్ళపాడు విద్యార్థి మృతి


జల్లి ఆకాష్

మండవల్లి, సెప్టెంబరు 23 : తక్కెళ్ళపాడుకు చెందిన విద్యార్థి జార్ఖండ్‌లోని రాంచి ఈనెల 21న మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోనికి వచ్చింది. ఈ మేరకు సోమవారం మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకొచ్చారు. జల్లి ప్రసాద్, ఏసమ్మ కుమారుడైన ఆకాష్(21) జార్ఖండ్‌లోని రాంచిలో ఎన్ఐటీకి చెందిన యూనివర్సిటీలో బీటెక్ ఫైనల్ ఈయర్ చదువుతున్నాడు. ఈనెల 21న లాబీలోని యూనివర్సిటీ సమీపంలో చెరువులో సరదాగా స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తూ మృతి చెందినట్టు సమాచారం. చదువు కోసం వెళ్లిన ఆకాష్ మృతి చెంది రావడంతో గ్రామంలో విషాదాన్ని నింపింది. కుమారుడి మృతదేహం వద్ద తల్లిదండ్రుల రోదన చూపరులను కలిచివేసింది.

రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక



కైకలూరు, సెప్టెంబరు 23: కైకలూరు వైవీఎన్నార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైనట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సుజాత తెలిపారు. ఈ నెల 22న నూజివీడులో జిల్లాస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలు జరిగాయి. కళాశాలకు చెందిన సీహెచ్ పవన్‌కుమార్, కె.షరోన్‌రోజా, పి.విన్నీ, జి.కోటేశ్వరమ్మ ప్రతిభ చూపి విశాఖపట్నంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిని ప్రిన్సిపాల్‌తో పాటు వైస్ ప్రిన్సిపాల్ కె.ఉదయప్రకాశ్, ఫిజికల్ డైరెక్టర్ ఎం.శివనాగరాజు, అధ్యాపక బృందం డాక్టర్ జాలబాబు, ఎం హరిప్రసాద్, తదితరులు అభినందించారు.

శ్మశానంలో ఆక్రమణల తొలగింపు

కలిదిండి, సెప్టెంబరు 23 : పేట కలిదిండిలో శ్మశానంలో ఆక్రమణలను ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ చొరవతో రెవెన్యూ అధికారులు సోమవారం తొలగించారు. తహసీల్దార్ రామకృష్ణ మాట్లాడుతూ పేట కలిదిండిలో శ్మశానానికి వెళ్లే దారిని ఓ వ్యక్తి ఆక్రమించుకోవడంతో గ్రామస్థులు అవస్థలు పడుతున్నారన్నారు. ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ఆదేశానుసారం కొలతలు వేసి దారి ఏర్పాటు చేసి నివేదికను పంచాయతీ అధికారులకు సమర్పించామన్నారు. పంచాయతీ ఏఈఈ బి.శ్రీనివాస్, మండల సర్వేయర్ మహమ్మద్ సమ్మి ఉద్దీన్, వీఆర్వో గుడిపాటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

పేకాట శిబిరంపై దాడి.. అదుపులో ఐదుగురు

కలిదిండి, సెప్టెంబరు 23 : మండలంలో కొండూరులో సోమవారం పోలీసులు పేకాట శిబిరంపై దాడి చేశారు. పేకాట ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.1,310 నగదు స్వాధీనం చేసుకున్నామని ఏఎస్ఐ వెంకటేశ్వరరావు తెలిపారు.

కౌలుదారులకు గుర్తింపు కార్డులివ్వాలి

ముదినేపల్లి, సెప్టెంబరు 23 : సింగరాయపాలెంలోని బావాజీ మఠం, లక్ష్మీనరసింహస్వామి, అమృతేశ్వరస్వామి దేవస్థానాల భూముల కౌలుదారులను ఆదుకోవాలని రైతు సంఘం, కౌలు రైతు సంఘాల నాయకులు కోరారు. తహసీల్దార్ సుభానీకి జిల్లా రైతు సంఘ కార్యదర్శి నీలం మురళీ కృష్ణారెడ్డి, కౌలు రైతు సంఘ మండల నాయకులు దాకారపు నాగేశ్వరరావు, బూరుబోయిన రాధాకృష్ణతోపాటు పలువురు కౌలు రైతులు సోమవారం మెమొరాండం అందజేశారు. దేవస్థానాల భూముల కౌలుదార్లందరికీ కౌలు రైతు గుర్తింపు కార్డులు ఇప్పించాలని కోరారు.

సంక్షిప్త సమాచారం..

- **ముదినేపల్లి :** ఇటీవల మరణించిన సింగరాయపాలెం పాల ఉత్పత్తిదారుల సంఘ సభ్యుడు కురెళ్ల జయరాజు కుటుంబానికి కృష్ణా మిల్క్ యూనియన్ క్షీర బంధు పథకం కింద రూ.50 వేలు అందజేశారు.
- వూటుకూరు శివారు నారాయణపురంలో ఇటీవల అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధమై సర్వస్వం కోల్పోయిన తోట చక్ర వర్తి కుటుంబానికి జనసేన, చిరంజీవి యువత నాయకులు సోమవారం ఆర్థిక సహాయం అందజేశారు. చిరంజీవి యువత ఉమ్మడి కృష్ణా జిల్లా అధ్యక్షుడు వర్రే హనుమాన్ ప్రసాద్ రూ.10 వేల ఆర్థిక సహాయం, నిత్యావసరాలు అందజేశారు.
- సమ్మె చేస్తున్న పీహెచ్‌సీ వైద్యులకు ప్రభుత్వం షోకాజ్ నోటీసులు ఇవ్వడంతో ముదినేపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారిణి శాంతిశ్రీ సోమవారం విధులకు హాజరయ్యారు.
- **చాట్రాయి :** నూజివీడు పీజీ సెంటర్‌లో ఆదివారం జరిగిన ఉమ్మడి కృష్ణాజిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అండర్-19 సెలక్షన్స్‌లో మండలంలోని మర్లపాలెం హైస్కూల్ విద్యార్థినిలు కె పవిత్ర, పి హర్షిత, సి సుభాషిణిల ఎంపికయ్యారు. హెచ్ఎం బక్కయ్య అభినందించారు.
- **నూజివీడు టౌన్ :** స్వచ్ఛతాహి సేవలో భాగంగా నూజివీడు నియోజకవర్గ పరిధిలోని పారిశుధ్య కార్మికులకు నూజివీడు ఏరియా ఆసుపత్రిలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నరేంద్ర సింగ్ వైద్య శిబిరాన్ని పర్యవేక్షించారు.
- మున్సిపల్ కార్మికులకు సమానంగా క్లాప్ మిత్రలకు జీతాలు ఇవ్వాలని ఏఐటీయుసీ అనుబంధ కార్మికుల సంఘం నియోజకవర్గ కార్యదర్శి చాట్ల పుల్లారావు డిమాండ్ చేశారు. క్లాప్ మిత్రలకు పెండింగ్ జీతాలు విడుదల చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. బర్రె శ్రీనివాసరావు, ముల్లంగి రాంబాబు, యోబు తదితరులు పాల్గొన్నారు.
- పీఏసీఎస్ సభ్యుడైన మరీదు జ్ఞాన ప్రకాశరావు మృతి నేపథ్యంలో కేడీసీసీ సీఈవో శ్యామ్ మనోహర్ ఉత్తర్వుల మేరకు మిర్జాపురం పీఏసీఎస్ తరుపున రూ.10 వేలు ఆర్థిక సాయాన్ని మరీదు జ్ఞాన ప్రకాశరావు కుటుంబ సభ్యులకు బ్యాంక్ మాజీ చైర్మన్ గోళ్ల ప్రకాశరావు అందించారు.
- **ఆగిరిపల్లి :** ఉపాధిశిక్షణ అధికారుల సంఘం సోమవారం ఎడ్యుకేషన్, ఐటీశాఖామంత్రి నారా లోకేశ్‌కు రూ.2లక్షలు విరాళం అందజేశారు. సంస్థ ప్రసిడెంట్ డాక్టర్ బి.వీరభద్రారెడ్డి, సెక్రటరి ఎన్.వి సురేంద్రబాబు ఈ చెక్కును ముంపు బాధితుల కోసం అందచేశారు. అసోసియేషన్ కోర్‌కమిటీ మెంబర్ సీఎం నివాసంలో కలిసి చెక్కును అందజేశారు.